# నేటినిజం

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

website:www.netinijam.com

హైదరాబాద్ శుక్రవారం 4-11-2022 RNI No.52865/93-Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 70 పేజీలు:6 వెల: రూ.1/-


## టీఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపిన కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 3:: మునుగోడు ఉప ఎన్నిక కోసం గత నెల రోజులుగా టీఆర్ఎస్ పార్టీ తరఫున శ్రమించిన ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులందరికీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

పార్టీ ఆదేశాల మేరకు తమ తమ ప్రాంతాల నుంచి వచ్చి మునుగోడులో ఉంటూ టీఆర్ఎస్ సుపరిపాలనను అక్కడి ప్రజలకు వివరించి పార్టీ గెలుపు కోసం పనిచేసిన ఇంచార్జిలకు, నాయకులకు, వారితో వచ్చిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సహకారం అందించిన సోషల్ మీడియా వారియర్లకు సైతం పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు కేటీఆర్.

## సీనియర్ జర్నలిస్టు కె.ఎల్. రెడ్డి మృతి .. పలువురు సంతాపం



హైదరాబాద్, నవంబర్ 3: సీనియర్ జర్నలిస్టు కంచర్ల లక్ష్మారెడ్డి(92) గురువారం తెల్లవారుజామున వరంగల్లులో కన్నుమూశారు. నల్లగొండ జిల్లా పరసాయపల్లెకు చెందిన కె.ఎల్.రెడ్డి కొంతకాలంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. 1950లో ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసిన కె.ఎల్.రెడ్డి సూర్యదేవర రాజ్యలక్ష్మి నిర్వహించిన తెలుగు దేశం రాజకీయ వారపత్రికతో తన సుదీర్ఘ జర్నలిజం ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ప్రభ పేరుతో వారపత్రికను, కాలేజీ విద్యార్థి పేరుతో మంత్లీని స్వయంగా నడిపారు.

1969 నాటి తెలంగాణ ఉద్యమంలో "నేడు" పేరుతో మూడు నెలలపాటు ఒక కరపత్రాన్ని వెలువరించారు. తెలంగాణ ఉద్యమ వార్తలను ఇందులో ప్రముఖంగా ప్రచురించేవారు. అయితే వార్తాపత్రికల రిజిస్ట్రార్ అనుమతి లేకుండా పత్రిక స్థాయిలో "నేడు"ను వెలువరించడం నేరంగా పరిగణించి ఆయనకు నెల రోజులపాటు కఠిన కారగార శిక్ష విధించారు. తెలంగాణ అక్షర యోధుడు పేరిట కె.ఎల్. రెడ్డి గురించి గోవిందరాజు చక్రధర్ ఆంధ్రభూమిలో రాసిన ప్రత్యేక కథనం ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిని ఆకర్షించింది. ఆయన ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి తన సహాయనిధి నుంచి రూ.15 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

కెఎల్ రెడ్డి ఈనాడు, ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, నేటి నిజం, సాయంకాలం, మహానగర్ పలు పత్రికల్లో పని చేశారు. కె.ఎల్. రెడ్డి మరణం పట్ల ప్రముఖ సంపాదకులు ఎం.విఆర్. శాస్త్రి, సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ మాడభూషి శ్రీధర్, గోవిందరాజు చక్రధర్, వయోధిక పాత్రికేయ సంఘం అధ్యక్షులు దాసు కేశవరావు, ఉపాధ్యక్షులు ఉడయవర్లు, కార్యదర్శి కొండా లక్ష్మణరావు తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతాపం


సీనియర్ జర్నలిస్టు కంచర్ల లక్ష్మారెడ్డి మరణం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంతాపం ప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కె.ఎల్.రెడ్డి, జర్నలిస్టుగా ఎక్కువ కాలం వరంగల్ లోనే గడిపారన్నారు. నిరాడంబర జీవితాన్ని గడుపుతూ, పత్రికా రంగానికి ఆయన అందించిన సేవలను, అతనితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ మారం శ్రీనివాస్‌కు ఓయూ డాక్టరేట్

హైదరాబాద్, నవంబర్ 3: సీనియర్ జర్నలిస్టు మారం శ్రీనివాస్ ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ ( పీహెచ్‌డీ ) అందుకున్నారు. 50 ఏండ్లలో విద్యారంగంలో తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల విద్యార్థుల చారిత్రాత్మక అభివృద్ధి అనే అంశంపై సమర్పించిన థీసిస్‌కు మారం శ్రీనివాస్‌కు పీహెచ్‌డీ లభించింది. ఓయూలోని ప్రాచీన భారత దేశ చరిత్ర సంస్కృతి, పురాతత్వ శాస్త్రం శాఖలో సీనియర్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన ఆచార్య కె. వెంకటాచలం పర్యవేక్షణలో ఆయన ఈ సిద్ధాంత గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించారు.

నాగర్‌కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం పెనిమిళ్ల గ్రామానికి చెందిన మారం శ్రీనివాస్.. ఓయూ నుంచి ఎంఏ, ఎల్ఎల్ఎం పట్టా, తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ఎంసీజే, ఎంఏ (టూరిజం మేనేజ్‌మెంట్ పట్టాలు సాధించారు. గత పాతికేండ్లుగా పాత్రికేయునిగా పనిచేస్తున్న శ్రీనివాస్.. అనేక దేశాల్లో పర్యటించి ఆయా దేశాల చరిత్ర, సంస్కృతి ఆచార వ్యవహారాలపై వ్యాసాలు, కథనాలు రాశారు. మలేసియా దేశంలోని పర్యాటక రంగానికి సంబంధించి రాసిన వ్యాసానికి అక్కడి ప్రభుత్వం అవార్డుతో సత్కరించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి శ్రీనివాస్ పీహెచ్‌డీ అందుకోవడం పట్ల పాత్రికేయులు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలిపారు.


### చరిత్రలో నేటినిజం



(నవంబర్ 4 రిత్విక్ ఘటక్ జయంతి,,,)

–రాధశ్రీ

సెల్:9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## గుజరాత్‌లో మోగిన ఎన్నికల నగారా.. డిసెంబర్ 1న మొదటి విడత పోలింగ్




న్యూఢిల్లీ, నవంబర్ 3:గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఇవాళ కేంద్రం ఎన్నికల సంఘం ప్రకటించింది. రెండు దశల్లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ ఒకటో తేదీన తొలి దఫా, అయిదవ తేదీన రెండో దఫా ఎన్నికలను నిర్వహించనున్నారు. డిసెంబర్ 8వ తేదీన ఫలితాలను వెల్లడించనున్నట్లు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. తొలి విడుతలో 89 స్థానాలకు, రెండవ విడుతలో 93 స్థానాలకు పోలింగ్ జరగనున్నట్లు ఆయన వెల్లడించారు.

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇవాళ సీఈసీ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గుజరాత్‌లో మొత్తం 182 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయన్నారు. జనరల్ 142, ఎస్టీ 13, ఎస్సీ 27 స్థానాలు ఉన్నట్లు సీఈసీ వెల్లడించారు. 51,782 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. అర్బన్ ప్రాంతాల్లో 17506, రూరల్ ఏరియాలో 34276 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 182 మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,90,89765. దీంట్లో తొలిసారి 4,61,494 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 2017లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ 111 స్థానాలు గెలుచుకున్నది. ఈ సారి కాంగ్రెస్, ఆప్, బీజేపీ మధ్య రసవత్తర పోరు తప్పదు. గుజరాత్ అసెంబ్లీ ఫిబ్రవరి 18, 2023లో ముగియనున్నది.

హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ ఎన్నికలకు ప్రత్యేక అబ్జర్వర్‌ను ఏర్పాటు చేసినట్లు సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు. మహిళలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నారు. 4.90 కోట్ల మంది ఓటర్లలో పురుషులు 2.53 కోట్లు, మహిళలు 2.37 కోట్లు, మూడవ జెండర్‌కు చెందిన 1,417 మంది ఓటర్లు ఉన్నారు.

## మునుగోడులో ముగిసిన పోలింగ్ సమయం



నల్గొండ, నవంబర్ 3:మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నిక పోలింగ్ సమయం ముగిసింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు మందకొడిగా సాగిన పోలింగ్.. ఆ తర్వాత పుంజుకుంది. సాయంత్రం 5 గంటల వరకు 77.55 శాతం పోలింగ్ నమోదైంది. చాలా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. మునుగోడు నియోజకవర్గంలో 2,41,805 ఓట్లు ఉండగా, ఇప్పటి వరకు 1,87,527 ఓట్లు పోలైనట్లు అధికారులు వెల్లడించారు. చౌటుప్పల్, నారాయణపురంలో భారీగా పోలింగ్ నమోదైంది. అయితే పోలింగ్ సమయం ముగిసే సమయానికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించనున్నారు. పలు చోట్ల మరో గంట పాటు పోలింగ్ కొనసాగే అవకాశం ఉంది. ఓటేసేందుకు మహిళలు, వృద్ధులు, యువత బాగా ఆసక్తి చూపారు. మొత్తంగా మునుగోడులో భారీగా పోలింగ్ నమోదు అయ్యే అవకాశం ఉంది.

టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ తరఫున రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి రెడ్డి బరిలో ఉన్నారు. ఈ ముగ్గురి మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. వీరి భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ఎన్నికల ఫలితాలు నవంబర్ 6వ తేదీన వెలువడనున్నాయి.

## తెలంగాణలో పల్లె, పట్టణం అనే తేడా లేకుండా 24 గంటల కరెంట్ అందిస్తున్నాం..

హైదరాబాద్, నవంబర్ 3:దేశానికే తెలంగాణ విద్యుత్ ఆదర్శమని టీఎస్ ఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి తెలిపారు. దేశంలో తెలంగాణలో మాత్రమే పల్లె, పట్టణం అనే తేడాలేకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. గురువారం హైదరాబాద్ మెట్రోజోన్ కార్యాలయంలో జరిగిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు.

విద్యుత్ వినియోగదారుల కోసం అనేక కొత్త సంస్కరణలు ప్రవేశపెట్టామని తెలిపారు. సంస్థ పరిధిలో 91 వినియోగదారుల సేవా కేంద్రాలు పని చేస్తున్నాయని చెప్పారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. కొత్త సర్వీసుల మంజూరు, టైటిల్ ట్రాన్స్‌ఫర్, అదనపు లోడ్, సరఫరా తదితర సమస్యలకు ఆన్‌లైన్‌లోనే స్వీకరించి, పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఫిర్యాదుల పర్యవేక్షణకు డైరెక్టర్ రాములుని ఇన్‌చార్జిగా నియమించామని పేర్కొన్నారు.

విద్యుత్ పంపిణీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు రూ.18,624 కోట్లు వెచ్చించామని పేర్కొన్నారు. కొంతమంది విద్యుత్ సిబ్బంది వ్యవహార శైలితో సంస్థకు చెడ్డపేరు వస్తున్నదని తెలిపారు. వినియోగదారులతో ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ వినియోగదారుల పరిషార వేదిక(సీజీఆర్ఎఫ్) 1, 2 చైర్‌పర్సన్లు జయరాజ్, దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో ఎటువంటి సమస్య తలెత్తినా సీజీఆర్ఎఫ్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రతి దరఖాస్తుకు 10 నుంచి 45 రోజుల్లో పరిష్కారానికి సంబంధించి తుదితీర్పు వెల్లడిస్తామని చెప్పారు. ప్రతినెలా క్షేత్రస్థాయిలో



డివిజన్ స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని, వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ అంబుడ్స్‌మన్ మహమ్మద్ నిజాముద్దీన్, సంస్థ డైరెక్టర్లు టీ శ్రీనివాస్, జే శ్రీనివాస్ రెడ్డి, కే రాములు, ఎస్ స్వామి రెడ్డి, సీహెచ్ మదన్‌మోహన్ రావు, జీ గోపాల్, సీజీఎంలు పాండ్య, నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం పట్ల మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

వికారాబాద్, న్యూఢిల్లీ, నవంబర్ 3: జిల్లాలోని ధారూర్ మండలంలోని కేరెల్లి బాచారం వద్ద ఆటోను లారీ ఢీ కొన్న సంఘటనలో నలుగురి మృతి చెందడం పట్ల విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ నిఖిల, ఎస్పీ కోటిరెడ్డితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. పెద్దేముల్ మండలం మదనంతాపూర్ తండాకు చెందిన వ్యక్తులు ఆటో లో వెళ్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడిక్కడే ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు.


## వికారాబాద్ జిల్లాలో విషాదం.. రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి



హైదరాబాద్, నవంబర్ 3:వికారాబాద్ జిల్లా ధారూర్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని కేరెల్లి బాచారం వంతెన వద్ద ఆటో–లారీ ఢీకొన్ని ఘటనలో అక్కడిక్కడే ముగ్గురు మృతి చెందగా.. ఏడుగురు గాయపడ్డారు. వెంటనే స్థానికులు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మరి కొంత మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. బాధితులంతా పెద్దేముల్ మండలం మదనంతాపూర్ వాసులుగా పోలీసులు తెలిపారు. కూలీ పనుల కోసం వికారాబాద్ వెళుతుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీనియర్ జర్నలిస్టు వరదాచారి మృతి.. సంతాపం తెలిపిన సీఎం కేసీఆర్





హైదరాబాద్, నవంబర్ 3: ప్రముఖ పాత్రికేయులు గొవర్ధన సుందర వరదాచారి(92) కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన వరదాచారి నాలుగు దశాబ్దాల పాటు జర్నలిజం రంగం వృద్ధికి కృషి చేశారు. వరదాచారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వరదాచారి 1956 ఒక తెలుగు దిన పత్రికలో సబ్‌ఎడిటర్‌గా చేరి తన పాత్రికేయ వృత్తిని ప్రారంభించారు. 1961లో ఆంధ్ర భూమి దిన పత్రికలో న్యూస్ ఎడిటర్‌గా బాధ్యతలు చేపట్టి 22 సంవత్సరాలు పనిచేశారు. ప్రముఖ దిన పత్రిక ఈనాడులో అసిస్టెంట్ ఎడిటర్‌గా 1983లో బాధ్యతలు చేపట్టారు. తెలుగు విశ్వావిద్యాలయంతో పాటు అనేక యూనివర్సిటీలలో ఆయన జర్నలిజం బోధించారు. అన్ని ప్రముఖ దిన పత్రికల జర్నలిజం కళాశాలలో అయన బోధించేవారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రెస్ అకాడమీ శిక్షణ తరగతులలో పత్రికల భాష అంశంపై ఆయన బోధించే వారు.

### సీఎం కేసీఆర్ సంతాపం

సీనియర్ పాత్రికేయులు జీఎస్ వరదాచారి మరణం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. నిజామాబాద్‌జిల్లాకు చెందిన వరదాచారి నాలుగు దశాబ్దాల పాటు జర్నలిజం రంగానికి సేవలందించారని సీఎం పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అవినీతి అనేది ఓ దెయ్యం.. దానికి దూరంగా ఉండండి.. ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, నవంబర్ 3:అవినీతి..అవినీతి పరులకు వ్యతిరేకంగా వ్యవహరించే విషయంలో ఏజెన్సీలు..అధికారులు భయపడాల్సిన అవసరం కానీ..రక్షణాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం లేదన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన విజిలెన్స్ వీక్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అవినీతి పరులు ఎంతటి శక్తిమంతులైనా కానీ, వారిపై చర్యలు తీసుకునే విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగిపోకుండా, దృఢంగా వ్యవహరించాలని దర్యాప్తు ఏజెన్సీలకు ప్రధాని సూచించారు. అవినీతి పరులు తప్పించుకోకుండా చూడాలని కోరారు. అవినీతిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని మోడీ స్పష్టం చేశారు. అవినీతి పరులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోకూడదన్నారు. అటువంటి వారికి రాజకీయ, సామాజిక రక్షణ కూడా లభించకూడదన్నారు.అవినీతి అన్నది ఓ దెయ్యం. దానికి దూరంగా ఉండాలి. గత ఎనిమిదేళ్ల నుంచి వ్యవస్థను మార్చేందుకు కృషి చేస్తున్నాం. చాలా సందర్భాల్లో అవినీతికి పాల్పడిన వారు, అభియోగాలు రుజువై జైలుకు వెళ్లొచ్చినా కానీ కీర్తింపబడుతున్నారు. భారత సమా?జానికి ఇదేమీ మంచి పరిస్థితి కాదు. నేడు కూడా అవినీతిపరులను సమర్థిస్తూ కొందరు మాట్లాడుతున్నారు. సమాజం పట్ల వారికున్న బాధ్యత, కర్తవ్యాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో అభ్యంతరాలకు నేడే ఆఖరు గడువు

హైదరాబాద్, నవంబర్ 3: గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షలో అభ్యంతరాలకు రేపటితో గడువు ముగియనున్నది. శుక్రవారం చివరిరోజు కావడంతో అభ్యర్థుల నుంచి వినతులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గ్రూప్–1 వంటి పరీక్షలకు ప్రిలిమ్స్ కీ వెబ్‌సైట్‌లో పెట్టిన తర్వాత సాధారణంగా మూడురోజులు మాత్రమే సమయం ఇస్తారు. కానీ తొలిసారిగా టీఎస్‌పీఎస్సీ ఐదురోజులు సమయం ఇవ్వడం పట్ల అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దాదాపుగా కీలో ఎటువంటి అభ్యంతరాలు లేవని నిపుణులు చెబుతున్నారు. అందుకే.. టీఎస్‌పీఎస్సీకి సైతం గతంతో పోలిస్తే తక్కువ అభ్యంతరాలు వచ్చినట్టు తెలిసింది.

ఎట్టి పరిస్థితుల్లోనూ సమయం పొడిగించే అవకాశం ఇక లేదని టీఎస్‌పీఎస్సీ వర్గాలు వెల్లడించాయి. అభ్యర్థులు చివరిరోజును సద్వినియోగం చేసువాలని కమిషన్ సూచించింది. తెలంగాణ గ్రూప్–1లో 503 పోస్టులకు 2,86,051 మంది ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యారు. ఒక్కో ఉద్యోగానికి 50 మంది చొప్పున మెయిన్స్‌కు క్వాలిఫై చేయనున్నారు. అంటే.. మొత్తం 25,150 మంది గ్రూప్–1 మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించనున్నారు.


ఆహ్వానం

రొట్టమాకురేవు కవిత్వ అవార్డు 2022

ప్రదానోత్సవ సభ

13.11.2022 ఆదివారం, ఉ. 10:30 గం.లకు

ముంతాజ్ కాలేజి బి-బ్లాక్, మలక్‌పేట, హైదరాబాద్

అధ్యక్షత ప్రసేన్

ముఖ్య అతిథి కె.శివారెడ్డి

అవార్డు సంపుటాలపై విశ్లేషణ లక్ష్మీనరసయ్య గుంటూరు

అభినందన వంశీకృష్ణ

కవిత్వ అవసరం, ప్రసంగం కోయి కోటేశ్వరరావు

అవార్డు గ్రహీతలు



షేక్ మహమ్మద్ మియా స్మారక అవార్డు – పసునూరు శ్రీధర్‌బాబు – నిదురపోని మెలకువ చెప్పిన కల

పురిటిపాటి రామిరెడ్డి స్మారక అవార్డు – వైష్ణవిశ్రీ – ఏడవ రుతువు

కె.ఎల్. నర్సింహారావు స్మారక అవార్డు – జిల్ల మహేందర్ – ఇప్పుడొక పాట కావాలి

కె.ఎల్. నర్సింహారావు స్మారక అవార్డు – పల్లిపట్టు నాగరాజు – యాలై పూడ్సింది

కవిత్వ పఠనం

కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి
తెలుగు వెంకటేష్
వడ్లకొండ దయాకర్
తుల శ్రీనివాస్
నీలిమా విస్ రావు
మునిగాల ఆకాశ్
కళ్యాణి కుంజ
వేణుమాధవ్ శర్మ
రోహిణి వంజారి
తలారి సతీష్ కుమార్
బుర్ర సంతోష్ గౌడ్

పుస్తకావిష్కరణలు

శిలాలోలిత – నేను ఇక్కడి భూమిని

బిల్ల మహేందర్ (సం.) – బిల్కిస్ బానో సంఘీభావ కవిత్వం

గంగాపురం శ్రీనివాస్ – పిడికెడు బువ్వకోసం

తప్పకుండా రండి!

శిలాలోలిత, కవి యాకూబ్

# చైనాపై సర్వాధికారాలు జీ జింపింగ్ చేతుల్లో?!

## (రాజ్యాంగ సవరణతో 3వ టర్మ్ చైనా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా)

2013 నుంచి అప్రతిహతంగా, తిరుగులేని నాయకుడిగా, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా (పిఆర్‌సి) అధ్యక్షుడిగా చైనా దశ, దిశలను మార్చుతూ, ప్రపంచంలోనే అత్యంత బలమైన దేశంగా, అమెరికాకు వ్యతిరేక స్వరం నిలుపగలిన వ్యక్తిగా జింపింగ్ నేడు చైనాకు గత 10 ఏండ్లుగా అధ్యక్ష హోదాలో ప్రత్యేక నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తూనే ఉన్నారు. రెండు టర్మ్‌ల్లో 10 ఏండ్ల పాటు మాత్రమే చైనా అధ్యక్ష పదవి చేపట్టే పరిమితి, 68-ఏండ్ల రిటైర్మెంట్ వయస్సు నియమం ఉండేది. 2018లో రాజ్యాంగాన్ని సవరణ చేసి తీర్మానం చేయడంతో 3వ సారి 69-ఏండ్ల జీ జింపింగ్ అధ్యక్షుడిగా పునర్ ఎన్నిక కావడానికి మార్గం సుగమం అయ్యింది. 2012 నుంచి 'చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ' (సిసిపి) జనరల్ సెక్రటరీగా, శక్తివంతమైన 'సెంట్రల్ మిలటరీ కమిషనర్ (సియంసి)' చైర్మన్‌గా నిర్విరామ సేవలు నేటికీ అందిస్తున్నారు. బాల్యంలో అనేక ఒడుదొడుగులను అధిగమించిన జింపింగ్, అంచలంచలుగా ఎదిగిన తీరు ప్రసంశనీయం. తాజాగా నిర్వహించిన 20వ పార్టీ కాంగ్రెస్‌లో 7గురు సభ్యుల పొలిటికల్ బ్యూరో, 370 మంది సభ్యుల సెంట్రల్ కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యులతో పాటు 2,400 ప్రతినిధుల కరతాళ ధ్వనుల మధ్య రాజ్యాంగ మార్పులతో రెండు టర్ములు దాటి 3వ టర్మ్ చైనా అధ్యక్షుడిగా, పార్టీ జనరల్ సెక్రటరీగా, మిలిటరీ ఛీఫ్‌గా ఎన్నికైన చారిత్రాత్మక విశేషం సందర్భంగా జీ జీవిత విశేషాలను మరోసారి నిశితంగా గమనించే ప్రయత్నం చేద్దాం. 2వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన చైనాకు అధ్యక్షుడిగా శక్తివంతమైన మావో జెడాంగ్ తరువాత అంతటి బలశాలిగా జింపింగ్ కూడా 3వ సారి ఎంపికై సర్వాధికారాలను చేజిక్కించుకున్నారు.

### బాల్యం - విద్యాభ్యాసం :

జీ జింపింగ్ 15 జూన్ 1953న 'క్వీ జిన్ - జీ జోన్‌గున్' దంపతులకు కమ్యూనిస్ట్ నేపథ్యం కలిగిన కుటుంబంలో జన్మించారు. బీజింగ్ స్కూల్‌లో విద్యాభ్యాసం ప్రారంభించి, మిత్రుడు 'లీవ్ హీ' సాహచర్యంతో కమ్యూనిస్ట్ భావాలను ఆకలింపు చేసుకోవడం మె?దలు పెట్టారు. 1966-76 మధ్య జరిగిన 'కల్చరల్ రెవల్యూషన్' ఫలితంగా కుటుంబం విచ్ఛిన్నం కావడం, తల్లి విడాకులు తీసుకోవడంతో జీ జంపింగ్ చదువులకు ఆటంకం కలిగింది. తండ్రి 1968లో జైలు పాలుకావడంతో, యెన్చువన్ గ్రామ ప్రాంతానికి చేరిన జీ జింపింగ్ అక్కడ ఇమడలేక బీజింగ్‌కు తిరిగి పారిపోయారు. తరువాత జరిగిన అల్లర్లలో తిరిగి గ్రామానికి చేరి 7 ఏండ్లు అక్కడే గడిపారు. 1971లో 'కమ్యూనిస్ట్ యూత్ లీగ్ ఆఫ్ చైనా'లో చేరిన జింపింగ్ 1972లో తండ్రిని కలువగలిగారు. తీవ్ర ప్రయత్నాల అనంతరం 1974లో చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీలో ప్రవేశం పొందగలిగారు. 1975-79 మధ్య కాలంలో 'శ్రామిక-కర్షక-సైనిక విద్యార్థి'గా సింగ్వా యూనివర్సిటీలో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఇంజనీరింగ్ విద్యార్థిగా 15 శాతం సమయాన్ని మార్క్సిస్ట్-మావో భావనలు చదువుతూ, 5 శాతం సమయాన్ని వ్యవసాయ పనులకు కేటాయించిన జింపింగ్ 'పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ'ని ఆకలింపు చేసుకున్నారు. 1979లో 'కీ లింగ్లిన్'ను వివాహమాడి 1982లో విడాకులు తీసుకున్నారు. తిరిగి 1987లో జానపద గాయకురాలు 'పెంగ్ లియూన్'ను పరిణయమాడారు.

చైనా అగ్ర నాయకుడిగా 3వ సారి ఎంపిక :

1999-2002 మధ్య ఫ్యూజియన్ గవర్నర్‌గా, 2002-07 మధ్య కాలంలో జీజియాంగ్ ప్రాంత పార్టీ సెక్రటరీగా, 2007లో 17వ, 18వ, 19వ సిసిపి పొలిటికల్ స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా, 2007-12 మధ్య సెంట్రల్ సెక్రటేరియట్ కార్యదర్శిగా పని చేశారు. 2008-13ల మధ్య చైనా (పిఆర్‌సి) ఉపాధ్యక్షుడిగా సేవలందించారు. 2012 నుంచి నేటి వరకు సిసిపి జనరల్ సెక్రటరీగా, సియంసి చైర్మన్‌గా నేటి వరకు కొనసాగుతున్నారు. సిసిపి 18వ పార్టీ సమావేశంలో అధ్యక్ష పదవికి ఎంపికై 2013, 14 మార్చి నుంచి నేటి వరకు చైనా అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. 2018లో చైనా అధ్యక్ష పదవీకాల పరిమితిని తొలగించే సవరణ చేసి అవిచ్ఛిన్నంగా తొలి దఫా 2013-2018, 2వసారి 2018 నుంచి చైనా అధ్యక్షుడిగా రెండవ దఫా 2023 వరకు కొనసాగనున్నారు. ప్రస్తుతం నిర్వహించిన 'నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (యన్‌పిసి)' సమావేశంలో 2023 తరువాత 3వ పర్యాయం అధ్యక్షుడిగా ఎంపిక కావడానికి కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా 20వ ప్లీనరీలో చారిత్రాత్మక తీర్మానం చేయడం జరిగింది. అధ్యక్షుడిగా ఐదేళ్ల పదవీకాలం 2022లో ముగియనున్న వేళ వరుసగా 3వ సారి ఎన్నిక కావడమే కాకుండా జీవితకాలం చైనా అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం కూడా ఉండవచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి.

### పురస్కారాలు - గుర్తింపులు :

2016లో కమ్యూనిస్ట్ పార్టీలో 'అత్యంత కీలకమైన నాయకుడు' అనబడే అరుదైన హోదాను అందుకున్నారు. 68 ఏండ్ల జింపింగ్ 2017లో 'ది ఎకామిస్ట్' నిర్వహించిన విశ్లేషణలో ప్రపంచ అత్యంత బలమైన నాయకుడిగానే కాకుండా 2018లో ఫోర్బ్స్ అత్యంత ప్రతిభావంతమైన వ్యక్తుల జాబితాలో ఐదేండ్లు కొనసాగారు. గోల్డెన్ ఓలంపిక్ ఆర్డర్‌తో పాటుగా బెల్జియమ్, వెనెజ్లులా, క్యూబా, పాకిస్థాన్, సౌథీ, సెర్బియా, బెలారస్, పాలస్టీన్, రష్యా, యుఏఈ, అర్జంటీనా, కిగ్గిస్థాన్ తజికిస్థాన్ లాంటి దేశాల అత్యున్నత గౌరవ పురస్కారాలను పొందారు.

ఇరుగు పొరుగు దేశాలపై పెత్తనం:

అధ్యక్షుడిగా తొలి ప్రయత్నంలోనే 'రూల్ ఆఫ్ లా'ను అమలు చేస్తూ, అవినీతికి వ్యతిరేకంగా వేల మంది అధికారులు, ఉద్యోగులను నిర్దాక్షిణ్యంగా సర్వీసుల నుంచి తొలగించారు. పలు దేశాలను గుప్పిట్లో పెట్టుకొని, భారత్‌ను బలహీన పరచాలనే దురుద్దేశంతో సెంట్రల్ ఈస్ట్ ఏసియా, యురోపియన్ దేశాలతో వాణిజ్యం పేరుతో 'వన్ బెల్ట్, వన్ రోడ్' ప్రతిపాదనలను ముందుకు తెచ్చారు. ఆసియా ప్రాంత ఇరుగుపొరుగు దేశాలతో పాటు ఇతర ప్రపంచ దేశాలను గుప్పిట్లో పెట్టుకొని, భారత్ లాంటి శక్తివంతమైన దేశాలపై పెత్తనం చేయాలని, అనుదినం సరిహద్దుల్లో అలజడులు సృష్టించే ప్రయత్నాలు చేయడంలో నిమగ్నమైన జీ జింపింగ్ చైనా అధ్యక్షుడిగా ప్రచ్ఛన్న యుద్ధం, 3వ ప్రపంచ యుద్ధ వాతావరణాన్ని అనుసరిస్తున్నారు. జీ జింపింగ్ కుయుక్తులకు చెలించని ఇండియా చైనా దూకుడును అడ్డుకుంటూ ధీటైన సమాధానాన్ని ఇవ్వడం భారతీయులకు గర్వకారణంగా నిలుస్తున్నాయి. జీ జింపింగ్ 3వ సారి అధ్యక్షుడిగా ఎంపికై ప్రచ్ఛన్న యుద్ధం ప్రత్యక్ష పోరుగా మార్చడంతో మరో ప్రపంచ యుద్ధ మేఘాలు కమ్మవచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జీ జింపింగ్ నిరంకుశ పాలనను వీడి, ప్రపంచ శాంతి యజ్ఞానికి సహకరించేలా తనకు సద్బుద్ధి కలగాలని ఆశిద్దాం. తన (చైనా) దేశాభివృద్ధికి, ప్రజాసేవకు మాత్రమే ఆలోచనలు చేయాలని, ఇతర దేశాలను అస్థిర పరచడం, అదుపులోకి తీసుకోవడమనే దుర్బుద్ధిని మానాలని శాంతి కాముకులైన ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## బ్యాంకు అధికారులతో సమీక్ష.. అస్వస్థతకి గురయిన సమీర్ శర్మ..హాస్పటల్‌కి తరలింపు

అమరావతి: నవంబర్ 3:సచివాలయంలో బ్యాంకులకు చెందిన అధికారులతో సమీక్ష జరుపుతున్న సమయంలో అస్వస్థతకి గురయ్యారు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ.. గురువారం ఉన్నపళంగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆందోళనకు గురైన అధికారులు ఆయనను సమీపంలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం హుటాహుటీన తరలించారు. గత నెలలో గుండె సంబంధిత సమస్య కారణంగా ఉద్యోగానికి సెలవు పెట్టిన సమీర్ శర్మ హైదరాబాద్ వెళ్లి గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ సమయంలో ఆయన స్థానంలో ఏపీ ఇంచార్జి సీఎస్ గా విజయానంద్ ను ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆపరేషన్ ముగించుకుని వచ్చిన సీఎస్ సమీర్ శర్మ ఉన్నట్టుండి సమీక్షా సమావేశంలోనే అస్వస్థతకు గురి కావడం గమనార్హం.

## గుజరాత్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం : కేజ్రీవాల్ ధీమా

న్యూఢిల్లీ, నవంబర్ 3:గుజరాత్ లో ఆమ్ ఆద్మీ పార్టీ జెండా ఎగురవేస్తామని, అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను గెలుచుకుంటామని ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. గురువారం గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ సందర్భంగా ట్విట్టర్ వేదికగా కేజ్రీవాల్ స్పందించారు. బీజేపీపై పాలనపై గుజరాత్ ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రజలు విశ్వాసంతో ఉన్నారని ఈసారి బీజేపీకి భంగపాటు తప్పదని అన్నారు. గుజరాత్ లోని 182 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆప్ అభ్యర్థులు పోటీ చేస్తారని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## 'ఇన్-సితు మురికివాడల పునరావాస ప్రాజెక్టు' కింద ఢిల్లీలోని కల్కాజీలో కొత్తగా నిర్మించిన 3,024 ఫ్లాట్లను ప్రారంభించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 3:'ఇన్-సితు మురికివాడల పునరావాస ప్రాజెక్టు' కింద మురికివాడల నివాసితుల పునరావాసం కోసం ఢిల్లీ లోని కల్కాజీ లో నూతనంగా నిర్మించిన 3,024 ఈ.డబ్ల్యూ.ఎస్. ఫ్లాట్లను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభించి, న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో భూమి హీన్ క్యాంపులో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి తాళం చెవులను అందజేశారు.

ఈ సభను ఉద్దేశించి ప్రధానమంత్రి మాట్లాడుతూ, ఈ రోజు ఢిల్లీలోని వందలాది కుటుంబాలకు ఇది ఒక పెద్ద మంచి రోజనీ, ఇది అనేక జుగ్గీ నివాస పేద కుటుంబాలకు నూతన నాంది అని, పేర్కొన్నారు. కేవలం ఒక్క కల్కాజీ ఎక్స్టెన్షన్ మొదటి దశలోనే మూడు వేలకు పైగా గృహాలను ఇప్పటికే సిద్ధం చేసినట్లు ప్రధానమంత్రి తెలియజేశారు. అతి త్వరలో, ఈ ప్రాంతంలో నివసిస్తున్న ఇతర కుటుంబాలవారు కూడా తమ తమ కొత్త ఇళ్లలోకి ప్రవేశించే అవకాశాన్ని పొందుతారు. "ఢిల్లీ ని ఆదర్శ నగరం గా మార్చడంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు పెద్ద పాత్ర పోషిస్తాయని నేను ఖచ్చితంగా విశ్వసిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ వంటి పెద్ద నగరాల్లో జరుగుతున్న అభివృద్ధి, సాకారమయ్యే కలల గురించి ప్రధానమంత్రి వ్యాఖ్యానిస్తూ, అటువంటి అభివృద్ధి మరియు కలలకు పునాది పేదల కృషి మరియు పట్టుదల మాత్రమేనని అన్నారు. "అయితే, ఇందుకు విరుద్ధంగా, ఈ పేద ప్రజలు దుర్భరమైన పరిస్థితుల్లో జీవించేలా చేశారు.

ఒక్క నగరంలోనే ఇంత అసమతుల్యత వాతావరణం నెలకొని ఉన్నప్పుడు, సమగ్ర అభివృద్ధి గురించి మనం ఎలా ఆలోచించగలం? ఆజాదీ-కా-అమృత్-కాల్ లో, ఈ భారీ లోటును మనం పూరించాలి. అందుకే, దేశం అందరి అభ్యున్నతి కోసం, సబ్-కా-సాథ్, సబ్-కా-వికాస్, సబ్-కా-విశ్వాస్, సబ్-కా-ప్రయాస్ అనే బాటలో పయనిస్తోంది." అని పేర్కొన్నారు.

పేదరికం అనేది పేద ప్రజల సమస్య అనే మనస్తత్వంతో దశాబ్దాలుగా దేశం లోని పాలనా వ్యవస్థ కొట్టుమిట్టాడుతోందనీ, అయితే ప్రస్తుత ప్రభుత్వం పేదలకు చెందినదనీ, అందువల్ల వారిని వదిలిపెట్టే స్వభావం లేదని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. విధాన రూపకల్పన, నిర్ణాయక వ్యవస్థలలో పేదలే కేంద్రంగా ఉంటారనీ, పట్టణ పేదల సమస్యలను ప్రభుత్వం సమాన ప్రాముఖ్యతతో పరిగణిస్తోందనీ, శ్రీ మోదీ తెలియజేశారు.

ఢిల్లీలో 50 లక్షల మంది ఉన్నారని, వారికి బ్యాంకు ఖాతా కూడా లేదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. దాంతో బ్యాంకింగ్ వ్యవస్థ వల్ల వారికి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. "వారు ఢిల్లీ లోనే ఉన్నా, ఢిల్లీ వారికి చాలా దూరంగా ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితి ని ప్రస్తుత ప్రభుత్వం మార్చింది, బ్యాంకు ఖాతాలు తెరవడం ద్వారా ఆర్థిక చేరిక కోసం ప్రచారాన్ని చేపట్టింది. ఫలితంగా వీధి వ్యాపారుల తో సహా ఢిల్లీ లోని పేద ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు లభించాయి. యు.పి.ఐ. యొక్క సర్వ వ్యాప్తి పై కూడా ఆయన వ్యాఖ్యానిస్తూ, 50 వేలకు పైగా వీధి వ్యాపారులు స్వనిధి పథకం కింద ఆర్థిక సహాయం పొందారని, తెలియజేశారు.

'ఒక దేశం, ఒక రేషన్ కార్డు' ద్వారా ఢిల్లీ లోని పేదలకు 'జీవన సౌలభ్యాన్ని' కల్పిస్తున్నామని ప్రధాన మంత్రి చెప్పారు. మహమ్మారి సమయంలో పేద వర్గాలకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంది. గత రెండేళ్లుగా లక్షలాది మంది అర్హులైన పేద ప్రజలు కేంద్ర ప్రభుత్వం నుంచి ఉచిత రేషన్ పొందుతున్నారు. ఇందుకోసం, కేవలం ఢిల్లీలోనే రెండున్నర వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఢిల్లీలో 40 లక్షల మందికి పైగా పేద ప్రజలు బీమా భద్రతను పొందారని ప్రధానమంత్రి తెలియజేశారు. జన ఔషధి పథకాల ద్వారా వైద్య ఖర్చులు తగ్గాయి. "జీవితంలో ఈ భద్రత ఉన్నప్పుడు, పేద ప్రజలు అవిశ్రాంతంగా, శక్తివంచన లేకుండా కష్టపడతారు. ప్రతి వ్యక్తి తనకు తానుగా పేదరికం నుంచి బయటపడటానికి పని చేస్తాడు.", అని ఆయన అన్నారు. పెద్దగా ఆర్భాటాలు లేకుండా, విస్తృతమైన ప్రకటనలు లేకుండానే ఇదంతా జరుగుతోందని ప్రధాన మంత్రి తెలియజేశారు. ఎందుకంటే "మా జీవితాల్లో మార్పు తీసుకురావడానికి మేము జీవిస్తున్నాము" అని ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీలో అనధికార కాలనీ ల అంశంపై ప్రధానమంత్రి మాట్లాడుతూ, తమ ఇళ్ల స్థితిగతులపై ప్రజలు నిరంతరం ఆందోళన చెందుతున్న విషయాన్ని గుర్తించినట్లు చెప్పారు. "ఢిల్లీ ప్రజల ఆందోళనను తగ్గించే పనిని కేంద్ర ప్రభుత్వం కూడా చేపట్టింది. ఢిల్లీ లోని అనధికార కాలనీల్లో నిర్మించిన ఇళ్లను పి.ఎం-యు.డి.ఏ.వై. పథకం ద్వారా క్రమబద్ధీకరించే పని జరుగుతోంది. ఇప్పటి వరకు వేలాది మంది ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు." అని ఆయన చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇళ్లు నిర్మించుకునేందుకు వడ్డీ రాయితీ కింద 700 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు ప్రధానమంత్రి తెలియజేశారు.

## సంగారెడ్డి నియోజకవర్గంలో జోరుగా భారత్ జోడోయాత్ర....!



సంగారెడ్డి నవంబర్ 3 (నేటి నిజం ప్రతినిధి) భారత దేశ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడోయాత్ర సంగారెడ్డి నియోజకవర్గం లో కొనసాగింది. గురువారం నాడు రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రవేశిస్తున్నందున కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తాను ప్రతినిత్యం వహిస్తున్న సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రవేశిస్తున్న రాహుల్ గాంధీకి జగ్గారెడ్డి తన శ్రేణులతో భారీగా ఎదిరేగి ఉదయం 6 గంటలకు గణేష్ గడ్డ వద్ద ఘన స్వాగతం పలికారు. రాహుల్ గాంధీతో కలిసి జగ్గారెడ్డి నడిచారు. గణేష్ గడ్డ నుండి 65వ జాతీయ రహదారి వెంబడి ఇరుపక్కల ఉన్న ప్రజానికానికి ఆప్యాయతగా చేతులు ఊపుతూ తన యాత్రను వేగంగా కొనసాగించారు. కవలంపేట, ఐఐటి హైదరాబాద్, కంది మీదుగా ఉదయం 8 గంటల వరకు సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్డుకు చేరుకున్నారు. అక్కడినుండి కిక్కిరిసిన జనంతో ఉల్లాసంగా కలెక్టరేట్ , సి ఎస్ ఐ చర్చ్, ఐ టి ఐ, మీదుగా కొత్త బస్టాండ్ మీదుగా పాత బస్టాండ్ అంబేద్కర్ చౌక్ మీదుగా ఎం ఎన్ ఆర్ చౌరస్తా, ఫసల్ వాధి గ్రామాల మీదుగా రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర కొనసాగించారు . ఆనాటి దేశ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ మెదక్ పార్లమెంటరీ నుండి ఎం పీ గా విజయం సాధించి దేశ ప్రధానిగా సేవలందించినందున ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రజలు భారీగా రాహుల్ గాంధీకి నీరాజనాలు పలికి యాత్రను విజయవంతం చేశారు. ఈ యాత్రలో పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి , ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, గాలి అనిల్ కుమార్ , కాట శ్రీనివాస్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, కార్యకర్తలు ప్రజలు లక్షలాదిగా పాల్గొన్నారు . గణేష్ గడ్డ నుండి కొనసాగిన యాత్ర ఆందోల్ నియోజకవర్గం లోని సుల్తాన్పూర్ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ స్థలికి సాగి వెళ్ళింది.

## "డోనీ పోలో ఎయర్ పోర్ట్, ఈటానగర్" అనే పేరును పెట్టేందుకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, నవంబర్ 3:ఈటానగర్ లోని హోలోంగి లో గ్రీన్ ఫీల్డ్ ఎయర్ పోర్టు కు 'డోనీ పోలో ఎయర్ పోర్ట్, ఈటానగర్' అనే పేరు ను పెట్టేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది.

ఈ విమానాశ్రయానికి 'డోనీ పోలో ఎయర్ పోర్ట్, ఈటానగర్' అనే పేరు ను పెట్టాలనే తీర్మానాన్ని అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. సూర్యుడు (డోనీ) మరియు చంద్రుడు (పోలో) అంటే ప్రజల కు ఉన్న భక్తి, శ్రద్ధల కు ఈ పేరు అద్దం పడుతుంది. అంతేకాక రాష్ట్ర సంప్రదాయాలకు మరియు రాష్ట్రానికి సాంస్కృతికం గా ఉన్న సంపన్న వారసత్వాని కి సైతం ఇది ప్రతీకాత్మకం గా ఉంది.

ఒక కొత్త విమానాశ్రయాన్ని హోలోంగి లో అభివృద్ధిపరచడానికి భారతదేశం ప్రభుత్వం 2019 జనవరి లో 'సూత్ర ప్రాయ ఆమోదాన్ని' తెలిపింది. ఈ ప్రాజెక్టు ను ఎయర్ పోర్ట్ స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) 646 కోట్ల రూపాయల వ్యయం తో కేంద్ర ప్రభుత్వం మరియు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ల సహాయం తో అభివృద్ధి పరుస్తున్నది.

## ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి : సీఈవో వికాస్‌రాజ్

నల్గొండ, నవంబర్ 3: నవంబర్ 3:ఓటర్లు ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సీఈవో వికాస్‌రాజ్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 28 ఫిర్యాదులు వచ్చాయన్నారు. రెండు చోట్ల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. మూడు చోట్ల ఈవీఎంల సమస్య తలెత్తినట్లు, మరోచోట 20 ఓట్లు పడ్డాక ఈవీఎం మొరాయించడంతో రీప్లేస్ చేసినట్లు చెప్పారు. ఈవీఎం సమస్యలను ఎప్పటికప్పుడు సరిచేస్తున్నట్లు వివరించారు. ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గంలో స్థానికేతరులు ఉన్నారనే, పోలింగ్ కేంద్రాల వద్ద గుర్తులు ప్రదర్శిస్తున్నారనే ఫిర్యాదులపై తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పోలీసులు ఇప్పటి వరకు 42 మంది స్థానికేతరులను గుర్తించి బయటకు పంపించినట్లు చెప్పారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి..



కర్నూలు, నవంబర్ 3: ఉమ్మడి జిల్లాలోని కర్నూలు, నంద్యాలలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇళ్ల పట్టాలు ఉన్న జర్నలిస్టులకు గృహాలు మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ కు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, ఎం.సాయికుమార్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టర్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ.. తాను కర్నూలు జిల్లాలో కలెక్టర్ గా పని చేసిన హయాంలో గణేష్ నగర్ లో, జగన్నాథ్ గట్టు వద్ద కొంతమంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వీరిలో ఇల్లు నిర్మించుకొని వారు ఎవరైనా ఉంటే వారికి ఇల్లు మంజూరు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డిలకు సూచించారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాలు లేని వారికి తక్షణమే స్థలాలు మంజూరు చేయాలని ఏపీ జేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కోరారు. అలాగే అర్హులైన వారందరికీ జగనన్న గృహ నిర్మాణం పథకం కింద ఇళ్ల నిర్మాణం చేపట్టి సహకరించాలని కోరారు.

ఈ విషయాన్ని పరిశీలించి తక్షణమే చర్యలు చేపట్టినట్లు అజయ్ జైన్ హామీ ఇచ్చారు.

వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం నాయకులు ఉరుకుందప్ప, సుదర్శన్, సుధాకర్, రాఘవేంద్ర గౌడ్, ఇస్మాయిల్, ఫోటోగ్రాఫర్ సుధాకర్, ఆంజనేయులు, మధుసూదన్ రెడ్డి ఉన్నారు.



# అవుకు చేరుకున్న ఎమ్మెల్సీ చల్లా మృతదేహం



అమరావతి: నవంబర్ 3:నంద్యాల జిల్లా అవుకు లోని చల్లా నివాసానికి ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి మృతదేహం చేరుకుంది. దీంతో స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి అభిమానులు భారీగా తరలివచ్చారు. తమ నాయకుడిని కడసారి చూసేందుకు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చారు. ఆయన పార్థీవ దేహానికి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

అంత్యక్రియలకు ముఖ్యమంత్రి రాక..

అనారోగ్యంతో మృతి చెందిన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు మధ్యాహ్నం మూడు గంటలకు అవుకు రానున్నారు. ఈ సందర్భంగా హెలిపాడ్ ను ఏర్పాటు చేశారు.

# నవంబరు 8న చంద్రగ్రహణం కారణంగా శ్రీవారి ఆలయ మూత..

తిరుమల, నవంబర్ 3: తిరుమల శ్రీవారి ఆలయంలో నవంబరు 8న చంద్రగ్రహణం కారణంగా 12 గంటల పాటు శ్రీవారి ఆలయ తలుపులు మూసివేస్తారు. బ్రేక్ దర్శనం, శ్రీవాణి, రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఇతర ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది. గ్రహణం కారణంగా నవంబరు 8వ తేదీ తిరుపతిలో జారీ చేసే ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు చేశారు. గ్రహణ సమయం ముగిసిన తర్వాత వైకుంఠం –2 నుండి మాత్రమే భక్తులను అనుమతిస్తారు. నవంబరు 8న మంగళవారం మధ్యాహ్నం 2.39 గంటల నుండి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా ఉదయం 8.40 నుండి రాత్రి 7.20 గంటలకు శ్రీవారి ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. సాధారణంగా గ్రహణం రోజుల్లో గ్రహణం తొలగిపోయే వరకు వంట చేయరు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ఇతర ప్రాంతాల్లో కూడా అన్నప్రసాద వితరణ ఉండదు. తిరిగి రాత్రి 8.30 గంటల నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభమవుతుంది. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి, అసౌకర్యానికి గురికాకుండా తమ తిరుమల యాత్రను తదనుగుణంగా రూపొందించుకోవాలని టీటీడీ మరోసారి విజ్ఞప్తి చేస్తోంది.

# వాణిజ్యపరమైన మైనింగ్ కోసం బొగ్గు గనుల 6వ విడత వేలం ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 3:బొగ్గు గనుల 6 విడత వేలాన్ని బొగ్గు మంత్రిత్వ శాఖ 03 నవంబర్, 2022న ప్రారంభించనుంది. లిగ్నైట్ గనులతో వేలం వేయనున్న బొగ్గు గనులు, పూర్తిగా అన్వేషించి, పాక్షికంగా అన్వేషించిన కోకింగ్, నాన్- కోకింగ్ తదితరాలు, సిఎంఎస్ పిడ ఎంఎండిఆర్ తో కూడిన మిశ్రమం.

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, తదుపరి విడత వేలాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి, కేంద్ర బొగ్గు, గనులు, రైల్వేల సహాయమంత్రి రావ్ సాహెబ్ పాటిల్ దాన్వే గౌరవ అతిథులుగా హాజరుకానున్నారు.

టెండర్ పత్రాల అమ్మకాలు 03 నవంబర్, 2022 నుంచి ప్రారంభం అవుతుంది. గనుల వివరాలు, వేలం నిబంధనలు, కాలక్రమం మొదలైన వాటికి సంబంధించిన వివరాలను ఎంఎస్ టిసి వేలం వేదిక పై పొందవచ్చు. రెండు దశల పారదర్శక ప్రక్రియ ద్వారా రాబడి శాతంలో వాటా (పర్సెంటేజ్ రెవెన్యూ షేర్) ఆధారంగా ఆన్ లైన్ లో నిర్వహిస్తారు.

# పదేండ్ల సర్వీస్ అందించిన సీఐఎస్ఎఫ్ డాగ్స్‌కి ఘనంగా వీడ్కోలు



న్యూఢిల్లీ, నవంబర్ 3:ఆర్మీలో పనిచేసి రిటైర్ అయినవాళ్లకు గౌరవమర్యాదలతో వీడ్కోలు పలుకుతారు. సైనికులతో కలిసి దేశరక్షణలో పాలుపంచుకునే ఆర్మీ డాగ్స్‌కి కూడా అధికార లాంఛనాలతో రిటైర్‌మెంట్ వేడుక నిర్వహిస్తారు. ఈమధ్యే పదేండ్లు సిఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) లో సేవలందించిన రెండు డాగ్స్‌కి వీడ్కోలు పలికారు సిఐఎస్ఎఫ్ అధికారులు. కొచ్చి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లోని కెన్నెల్ బిల్డింగ్‌లో వాటి రిటైర్‌మెంట్ ఈవెంట్ ఒక వేడుకలా జరిగింది.

ఎస్‌యూవీ వాహనంలో ఎక్కించి

సిఐఎస్ఎఫ్ డాగ్ స్క్వాడ్ టీంలో లాబ్రడార్ జాతికి చెందిన స్పార్కీ అనే ఆడకుక్క, కాకర్ స్పానియెల్ జాతికి చెందిన ఇవాన్ అనే మగకుక్క పదేండ్లు పనిచేశాయి. రెండు రోజుల క్రితం వాటి సర్వీస్ ముగియడంతో రిటైర్‌మెంట్ వేడుక నిర్వహించారు. వాటి మెడలో పూలదండలు వేసి, వాటి సర్వీస్‌కి గుర్తింపుగా మెడల్స్ ఇచ్చారు. ఆ తర్వాత వాటిని ఎస్‌యూవీ వాహనంలో ఎక్కించి, సీఎస్ఎఫ్ సిబ్బంది దాన్ని తాడుతో లాగారు. ఈ వీడియోని ఎఎన్ఐ (ఆసియన్ న్యూస్ ఇంటర్నేషనల్ )ట్విట్టర్‌లో పెట్టింది. రెండు రోజుల్లోనే ఈ వీడియోని 66 వేలమందికి పైగా చూశారు. ఈ రెండు డాగ్స్ స్థానంలో లాబ్రడార్ జాతికి చెందిన జూలీ, రూబీలను తమ డాగ్ స్క్వాడ్ టీంలోకి తీసుకోనుంది సీఐఎస్ఎఫ్.

# "డోనీ పోలో ఎయర్ పోర్ట్, ఈటానగర్" అనే పేరును పెట్టేందుకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, నవంబర్ 3:ఈటానగర్ లోని హోలోంగి లో గ్రీన్ ఫీల్డ్ ఎయర్ పోర్టు కు 'డోనీ పోలో ఎయర్ పోర్ట్, ఈటానగర్' అనే పేరు ను పెట్టేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ విమానాశ్రయానికి 'డోనీ పోలో ఎయర్ పోర్ట్, ఈటానగర్' అనే పేరు ను పెట్టాలనే తీర్మానాన్ని అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. సూర్యుడు (డోనీ) మరియు చంద్రుడు (పోలో) అంటే ప్రజల కు ఉన్న భక్తి, శ్రద్ధల కు ఈ పేరు అద్దం పడుతుంది. అంతేకాక రాష్ట్ర సంప్రదాయాలకు మరియు రాష్ట్రానికి సాంస్కృతికం గా ఉన్న సంపన్న వారసత్వాని కి సైతం ఇది ప్రతీకాత్మకంగా ఉంది. ఒక కొత్త విమానాశ్రయాన్ని హోలోంగి లో అభివృద్ధి పరచడానికి భారతదేశం ప్రభుత్వం 2019 జనవరి లో 'సూత్ర ప్రాయ ఆమోదాన్ని' తెలిపింది. ఈ ప్రాజెక్టు ను ఎయర్ పోర్ట్ స్ ఆథారిటి ఆఫ్ ఇండియా (ఎఎఐ) 646 కోట్ల రూపాయల వ్యయం తో కేంద్ర ప్రభుత్వం మరియు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ల సహాయం తో అభివృద్ధి పరుస్తున్నది.

# ఫీడ్ మిక్సింగ్, నెయ్యి తయారీ ప్లాంట్ల నిర్మాణం పనుల్లో వేగం పెంచాలి : టీటీడీ జేఈవో



తిరుమల, నవంబర్ 3:శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ శాలలో నిర్మిస్తున్న ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్, నెయ్యి తయారీ ప్లాంట్ల నిర్మాణం పనుల్లో మరింత వేగం పెంచాలని టీటీడీ జేఈవో సదా భార్గవి అధికారులను ఆదేశించారు. ఎస్వీ గోసంరక్షణ శాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, గోసంరక్షణ, దేశవాళీ గోవుల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. గోవుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన షెడ్లు, గోజాతుల రకాలు, ఫీడ్ మిక్సింగ్, నెయ్యి తయారీ ప్లాంట్ల నిర్మాణాలను తనిఖీ చేశారు.

అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో పురోగతిని పెంచి రోజువారీగా తనకు సమాచారం అందించాలన్నారు. గోశాలలోని జింకలను ఎస్వీ జూపార్కులో టీటీడీ నిర్మించిన ఎన్ క్లోజర్స్ కు తరలించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. గోఆధారిత వ్యవసాయం చేస్తున్న రైతులకు గోశాల ద్వారా అందిస్తున్న గోవులు, ఎద్దుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి గోపాల మిత్రల సేవలు వాడుకునే విషయం పరిశీలించాలని ఆమె చెప్పారు.

తిరుపతి లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా గోసంరక్షణ, సనాతన హిందూ ధర్మంలో గోమాత ప్రాశస్త్యతను వివరించేలా క్షేత్రస్థాయిలో అవగాహన, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. టీటీడీకి రోజుకు అవసరమయ్యే నాలుగు వేల లీటర్ల పాలు, పెరుగు, మజ్జిగ, తిరుమలలో స్వామివారి దీపాలు, కైంకర్యాలకు అవసరమయ్యే 60 కిలోల నెయ్యి పూర్తి స్థాయిలో గోశాల లోనే తయారు చేసేలా సిద్ధం కావాలన్నారు.

# మృతుని కుటుంబానికి సంతాపం

## - మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం
## - నగదును అందజేసిన పిఏ సిహెచ్ రవికిరణ్

ఖమ్మం, నవంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం వివి పాలెం గ్రామ నాయకుడు మాలోత్ రమేష్ కుమారుడు మాలోత్ రామకృష్ణ మృతి పట్ల రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి పువ్వాడ రూ.5 వేలు తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించారు. మంత్రి పువ్వాడ ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని తన వ్యక్తిగత సహాయకుడు సిహెచ్ రవి కిరణ్ ద్వారా ఆయా నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరు నాయక్, మండడపు నర్సింహారావు, తోటపునురి దానయ్య, రావెళ్ళ శ్రీను, ఈర్యా, తదితరులు ఉన్నారు.




# గుజరాత్‌లో గెలుపు మాదే.. బీజేపీకి భంగపాటు తప్పదన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ, నవంబర్ 3:గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఖచ్చితంగా గెలుస్తుందని ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ సారి రాష్ట్రంలో బీజేపీకి భంగపాటు తప్పదన్నారు. అక్కడి ప్రజలు పాలనలో మార్పు కోరుకుంటున్నారని తెలిపారు.

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్రం ఎన్నికల సంఘం ప్రకటించిన విషయం తెలిసిందే. డిసెంబర్ ఒకటో తేదీన తొలి దఫా, అయిదవ తేదీన రెండో దఫా ఎన్నికలను నిర్వహించనున్నారు.

ఎన్నికల తేదీని ప్రకటించిన కొద్దిసేపటికే అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఈ ఎన్నికల్లో 95 స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 182 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆప్ అభ్యర్థులు పోటీ చేస్తారని వెల్లడించారు. 'నేను మీ సోదరుడిని, మీ కుటుంబలో సభ్యుడిని. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. మీకు ఉచిత విద్యుత్ అందిస్తా. పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మిస్తా..' అని తెలిపారు.

గుజరాత్ ఎన్నికలపై ఆప్ ప్రధాన ప్రతినిధి సౌరభ్ భరద్వాజ్ సైతం స్పందించారు. ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'మేము తప్పకుండా 90–95 సీట్లు గెలుస్తాం. ఇదే జోరు కొనసాగితే 140 నుంచి 150 సీట్ల దాకా గెలిచే అవకాశం ఉంది' అని విశ్వాసం వ్యక్తం చేశారు.

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఇవాళ కేంద్రం ఎన్నికల సంఘం ప్రకటించింది. రెండు దశల్లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ ఒకటో తేదీన తొలి దఫా, అయిదవ తేదీన రెండో దఫా ఎన్నికలను నిర్వహించనున్నారు. డిసెంబర్ 8వ తేదీన ఫలితాలను వెల్లడించనున్నట్లు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. తొలి విడుతలో 89 స్థానాలకు, రెండవ విడుతలో 93 స్థానాలకు పోలింగ్ జరగనున్నట్లు ఆయన వెల్లడించారు.

# నేర ఛేధనలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలి

## -సీసీ కెమెరాలతో నేరాలను నిషేధించాలి
## -రామగుండం పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి


కరీంనగర్, నవంబర్ 3 (నేటినిజం ప్రతినిధి): సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనను ఉపయోగించి నేరాల నియంత్రణలో



సమగ్ర విచారణ చేయడం ద్వారా సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అధికారులతో పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలని, తద్వారా చట్ట పరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై, ఫోరెన్సిక్ సైన్స్‌పై, శాస్త్రీయ ఆధారాలపై, కేసుపై పూర్తి పట్టు సాధించి నేర పరిశోధనలు చేయాలన్నారు. సమయానుకూలంగా విధులు నిర్వర్తిస్తూ ప్రొయాక్టీవ్ పోలీసింగ్‌తో విధులు నిర్వహించాలన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలన్నారు. స్టేషన్‌లో సిబ్బందికి ఎప్పటికపుడు సరైన సూచనలు ఇస్తూ ప్రతి ఒక్కరు తాము చేసే విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా అమలు చేయాల్సిన ఫంక్షన్ వర్టికల్స్, 5ఎస్ ఇంప్లిమెంటేషన్ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. నేర విచారణ అధికారి కేసులలో శిక్షలు పడే విధంగా పరిశోధన చేయాలని, ప్రతి దరఖాస్తులో పారదర్శకంగా విచారణ చేసి నివేదికను సీసీటీఎన్ఎస్‌లో ఆన్‌లైన్ అప్‌లోడ్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటాలని, ప్రశాంతమైన వాతావరణం ఉండేలాగా చూడాలన్నారు. వర్టికల్స్ అమలు పట్ల అధికారులు తీసుకుంటున్న శ్రద్ధ, వాటి పట్ల అవగాహన ఉన్నప్పుడే సత్ఫలితాలు సాధ్యమన్నారు. మహిళలకు సంబంధించిన కేసుల్లో విచారణ పూర్తిగా చేసి, అవసరమైన సాక్ష్యాలు ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టి శిక్షపడేలా పని చేయాలన్నారు. ఉన్నత అధికారులు అప్పగించిన విధులను అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించి ప్రజలలో పోలీసులపై నమ్మకం పెరిగేలా చూడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అడ్మిన్ డిసిపి అఖిల్ మహాజన్, సిసిఆర్ బి ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, పాషా, పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లోని ఎస్‌హెచ్‌ఓలు, ఐటి కోర్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ బాలాజీకి ఘనంగా సన్మానం



మహబూబాబాద్, నవంబర్ 3:(నేటినిజం ప్రతినిధి): ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఇటీవలే ఏకగ్రవంగా ఎన్నికైన మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పానుగోత్ బాలాజీని పలువురు నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, బీఎస్పీ మండల కన్వీనర్ రాంపాక కిరణ్, సర్పంచ్ లు బీమా నాయక్, జగ్గా నాయక్, బాలు నాయక్, దస్రు నాయక్, సంఘ అధ్యక్షులు రవి నాయక్, రాము నాయక్, లక్ష్మణ్ నాయక్,యాదగిరి నాయక్, మనోహర్ నాయక్, జర్నలిస్టులు భద్రయ్య చారి, సూధగాని యాకన్న, వల్లూరి మధు మాదిగ, మధు,ఐలయ్య, తులసి వేణు, రాజు, శ్రీశైలం, భాస్కర్, పాల్గొన్నారు.


# ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పోసాని కృష్ణ మురళి

అమరావతి: నవంబర్ 3:ఏపీ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా టాలీవుడ్ ప్రముఖ నటుడు, కథా రచయిత పోసాని కృష్ణ మురళిని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పోసాని నియామకానికి సంబంధించి గురువారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. గత వారం హాస్య నటుడు అలీని రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా నియమించుకున్న సంగతి తెలిసిందే. అలీ నియామకం జరిగిన రోజుల వ్యవధిలోనే పోసానికి కూడా కీలక పదవి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అలీ మాదిరే పోసాని కూడా 2019 ఎన్నికలకు ముందే వైసీపీలో చేరారు. వైసీపీ వాదనతో పాటు సీఎం జగన్ వాదనలను బలంగా సమర్థిస్తూ వస్తున్న పోసానికి ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ పదవి దక్కింది.

# వనపర్తి జిల్లా అభివృద్ధికి ప్రజలు సహకరించాలి : మంత్రి నిరంజన్‌రెడ్డి



వనపర్తి, నవంబర్ 3: వనపర్తి జిల్లా అభివృద్ధికి ప్రజలు పూర్తి సహకారాలు అందించాలని రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి కోరారు. గురువారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. 'నగరంలో నిబంధనల ప్రకారము రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఇంకా ఏవైనా అనధికార కట్టడాలుంటే తొలగించాల' ని అధికారులకు సూచించారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేయించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. వారంలోపు కరెంటు పోల్స్ పనులు పూర్తి చేస్తామని విద్యుత్ ఎస్ఈ వివరించారు. అనంతరం పబ్లిక్ హెల్త్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. రోడ్డు డివైడర్ పనులు వేగవంతం చేయాలని, మున్సిపాలిటీలలో సమావేశం ఏర్పాటు చేసుకొని పనుల పురోగతిపై చర్చించాలని కలెక్టర్ ను ఆదేశించారు. చిట్యాల లోని డబల్ బెడ్ రూమ్ లలో ట్రాన్స్‌ఫార్మర్లు , మీటర్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు సమావేశంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్ ఆశీస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది మార్చి నాటికి.. 25కొత్త వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు

హైదరాబాద్, నవంబర్ 3:వచ్చే ఏడాది మార్చి నాటికి కొత్త వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది కేంద్ర ప్రభుత్వం.

ప్రస్తుతం భారత్ లో మూడు వందేభారత్ సెమీ హైస్పీడ్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే మరో 25 వందేభారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టనుంది కేంద్ర ప్రభుత్వం. వచ్చే ఏడాది మార్చి నాటికి కొత్త వందేభారత్ రైళ్లను పరుగులు తీయించాలన్నది రైల్వే శాఖ ప్రణాళిక. వందేభారత్ 2.0 రైళ్లను చెన్నైలోని ఇంటెగ్రెల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)లో రూపొందిస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 27 వందేభారత్ రైళ్లను తయారుచేయాలని ఐసీఎఫ్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2019లో దేశంలో తొలి వందేభారత్ రైలు అందుబాటులోకి వచ్చింది. ఇది న్యూఢిల్లీ–వారణాసి మధ్య ప్రయాణిస్తుంది. రెండో వందేభారత్ రైలును న్యూఢిల్లీ–శ్రీ మాతా వైష్ణోదేవి మార్గంలో ప్రవేశపెట్టారు. ఇటీవల ప్రధాని మోడీ మూడో వందేభారత్ రైలును ప్రారంభించారు. ఇది గాంధీ నగర్–ముంబయి మార్గంలో ప్రయాణిస్తుంది.

# నేడు గొల్లగూడెంలో ఇస్లామిక్ బహిరంగసభ



ఖమ్మం, నవంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): నగర శివారు గొల్లగూడెం తాలిముల్ ఇస్లాం మదర్సాలో శుక్రవారం సాయంత్రం గొప్ప ఇస్లామిక్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో హైదరాబాద్ అష్రఫుల్ ఉలూమ్ మదర్సా నిర్వాహకులు మహ్మద్ అబ్దుల్ ఖవీ ప్రధాన వక్తగా హాజరవుతారని పేర్కొన్నారు. వారితో పాటు నగరానికి చెందిన మహ్మద్ సయిద్ అహ్మద్, ముఫ్తీ జలాలుద్దీన్ లు కూడా సభలో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఈ సభలో ఖురాన్ మజీద్ కంఠస్థం చేసిన ఎనిమిది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరించడం జరుగుతుందని తెలిపారు. సభకు జిల్లా నలుమూలల నుంచి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. మహిళల కొరకు సభలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు రవూఫ్ ఖాన్ పేర్కొన్నారు.

# యాదవ వన సమారాధన కరపత్రం ఆవిష్కరణ



ఖమ్మం, నవంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): ఈనెల13వ తారీఖున ఆదివారం ఖమ్మం చెరుకూరి గార్డెన్స్ లో ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవ వన సమారాధన కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యాదవ సోదర సోదరీమణులు సపరివార సమేతంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు విజ్ఞప్తి చేశారు. లోక కళ్యాణం కొరకు ద్వాపరయుగంలో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు నిత్యం గోవులను పూజించే మన యాదవ కులంలో శ్రీకృష్ణ పరమాత్ముడుగా ఉద్భవించి జగద్గురువుగా ప్రారంభించిన వనభోజన కార్యక్రమం నేడు కులాలు మతాలకు అతీతంగా జరుపుకుంటున్న తరుణంలో, యాదవుల ఐక్యతను చాటి చెప్పడం కొరకు యాదవ సమారాధన కార్యక్రమం నిర్వహించబడుతుందని, కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, అఖిల భారతయాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యాదవ యువజన అధ్యక్షులు రమేష్ యాదవ్, జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న యాదవ్, బొల్లీ కొమురయ్య యాదవ్, బాతుల సుధాకర్ యాదవ్, సత్తి వెంకన్న, కనకబండి విజయలక్ష్మి, పోదిల భూపతి, పొదిలి సతీష్, మేడుదల మల్లేష్, అందె అప్పారావు, కన్నీబోయిన రవి, రాగం కోటీశ్వరరావు, మెండి శ్రీను, వాకదాని కోటేశ్వరావు, తెల్లబోయిన రమణ, తదితరులు పాల్గొన్నారు.


కవిసంగమము
ప్రపంచ తెలుగు కవుల అపురూప సమ్మేళనము

60 మంది కవుల పద్యసంకలనం 'నా తెలుగు భాష'
విరించి రచించిన 'విరించి వీచికలు' 'హెల్మెట్ శతకం'

గ్రంథాల ఆవిష్కరణ సభ

నవంబరు 6, 2022 ఆదివారం ఉదయం 10 గంటల నుండి

ఆహ్వానము

సభాధ్యక్షులు: 'నవరసకవి చక్రవర్తి' శ్రీ ఎన్.సిహెచ్.చక్రవర్తి గారు
ముఖ్య అతిథి: 'శతావధాని' డా. జి.యం. రామశర్మ గారు
కొప్పరపు కవుల పురస్కార గ్రహీత
విశిష్ట అతిథి: శ్రీ మరుమాముల దత్తాత్రేయ శర్మ గారు
విశ్రాంత ప్రధానాచార్యులు, తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ
ఆత్మీయ అతిథి: 'సమస్యాపృచ్ఛకచక్రవర్తి' శ్రీ కంది శంకరయ్య గారు
ప్రత్యేక అతిథులు: శ్రీ సంజీవరెడ్డి గారు
శ్రీ లంకా సూర్యనారాయణ వరప్రసాద్ గారు
శ్రీ ప్రభాకర్ రెడ్డి గారు
సమీక్షకులు: 'అష్టావధాని' శ్రీ ముత్యంపేట గౌరీశంకర శర్మ గారు
"నా తెలుగు భాష" పద్య సంకలనం
'అష్టావధాని' శ్రీ అవుసుల భానుప్రకాశ్ గారు
"విరించి వీచికలు" "హెల్మెట్ శతకం"

కార్యస్థలం
శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సముదాయము,
రోడ్ నం. 1, టెలిఫోన్ కాలనీ, కొత్తపేట, హైదరాబాద్.

విరించి
కవి సంగమము బృంద వ్యవస్థాపకులు

అందరూ ఆహ్వానితులే


# గొళ్ళపాడు ఛానల్ అభివృద్ధి పనులు పరిశీలన



ఖమ్మం, నవంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): గోళ్ళపాడు ఛానల్ పై చేపడుతున్న పలు అభివృద్ధి, సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రకాశ్ నగర్, సుందరయ్య నగర్, పంపింగ్ వెల్ రోడ్, మంచికంటి నగర్, రంగనాయకులు గుట్ట వరకు కాలి నడకన పనుల పురోగతిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణ, సుందరీకరణ పనుల్లో భాగంగా పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పంపింగ్ వెల్ రోడ్, రంగనాయకులు గుట్ట, సుందరయ్య పార్క్ ముందు, వెనుక భాగాలలో, దాల్ మిల్ వద్ద మొత్తం 5 పట్టణ ప్రకృతి వనాలు అభివృద్ధి పర్చుతున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి పార్కుల్లో పిల్లల ఆట పరికరాలు, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ లు, రెండు చోట్ల ఫౌంటెన్, గ్రీనరీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పట్టణ క్రీడా ప్రాంగణాల్లో స్థానిక యువతకు ఆసక్తి గల క్రీడలకు సంబంధించి కోర్టుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఫెన్సింగ్, లైట్లు, ఆకర్షణీయమైన పచ్చదనంతో తీర్చిదిద్దుతున్నట్లు ఆయన అన్నారు. పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. పట్టణ ప్రజలకు ఆహ్లాద వాతావరణానికి, ఆరోగ్య పరిరక్షణకు పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటుతోపాటు, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ల ఏర్పాటు చేసినట్లు, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాయామం ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని, దీనికి ఎంతో దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా, అందుబాటులో కాలనీల్లోనే ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాల్వల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్లు, పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పార్కుల కిరువైపుల రహదారి నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు. పనుల పూర్తితో ప్రాంతం రూపురేఖలు మారిపోతాయన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

కలెక్టర్ పర్యటన సందర్భంగా కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, మునిసిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఒక శక్తివంతమైన విశాలమైన డి.ఎస్.టి. ప్రాంగణాన్ని సృష్టించిన - పరిశుభ్రత డ్రైవ్, పునరుద్ధరించిన రికార్డు గది



న్యూఢిల్లీ, నవంబర్ 3:స్వచ్ఛత ప్రచారం కింద ప్రత్యేక ప్రచారం 2.0 లో భాగంగా శాస్త్ర, సాంకేతిక విభాగం (డి.ఎస్.టి), దాని ఆధీనం లోని కార్యాలయాలు, స్వయంప్రతిపత్తి సంస్థలు అనేక ప్రాంతాల్లో 2022 అక్టోబర్, 2వ తేదీ నుంచి 2022 అక్టోబర్, 31వ తేదీ వరకు స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టాయి.

ఇందులో భాగంగా బలమైన శుభ్రపరిచే దశలను అమలుచేయడంలో, ఇది 140 లక్ష్య ప్రాంతాలను అధిగమించి 180 ప్రాంతాలను శుభ్రపరచడానికి దారితీసింది. పెండింగ్ లో ఉన్న ఎనిమిది పార్లమెంటరీ హామీలలో ఏడు నెరవేర్చబడ్డాయి, వాటిలో ఒకటి 2016 మార్చి నెల నుంచి పెండింగ్‌లో ఉంది. డి.ఎస్.టి. లోని రికార్డుల గదిని పునరుద్ధరించి, ఇప్పుడు కొత్త భవనంలోకి మార్చడం జరిగింది. రికార్డులు వేరు చేసి, వర్గీకరించి, భద్రపరచడం జరిగింది. డి.ఎస్.టి., దాని అనుబంధ, స్వయంప్రతిపత్తి సంస్థలు దాదాపు 1,16,000 ఫైళ్లను సమీక్షించి, సుమారు 48,500 ఫైళ్లను తొలగించాయి. సమర్థవంతమైన స్థల నిర్వహణ కోసం, పాత, పనికిరాని రికార్డులను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. 1719 ఈ–ఫైళ్లను సమీక్షించిన అనంతరం, మొత్తం 596 ఈ–ఫైళ్లను పరిష్కరించి, మూసివేయడం జరిగింది.

పనికిరాని చెత్తను తొలగించడం ద్వారా డి.ఎస్.టి. దాని అధీనంలో ఉన్న మరియు స్వయం ప్రతిపత్తి సంస్థలకు 23,10,826 రూపాయల ఆదాయం సమకూరింది. అదేవిధంగా 68,514 చదరపు అడుగుల ఖాళీ స్థలం వినియోగంలోకి వచ్చింది.

డి.ఎస్.టి. గ్రంథాలయంలో రికార్డులను సులభంగా గుర్తించి తీసుకోడానికి వీలుగా మొత్తం వస్తువుల వివరాలను కంప్యూటర్ లో పొందుపరచడం జరిగింది. అదేవిధంగా, దాదాపు 12,000 రికార్డులను కూడా కంప్యూటర్ లో నిక్షిప్తం చేయడం జరిగింది. ఇ–జర్నల్స్ మరియు పుస్తకాలను సులువుగా గుర్తించి, ఉపయోగించుకోడానికి వీలుగా తగిన మౌలిక సదుపాయాలతో గ్రంథాలయాన్ని ఇప్పుడు నూతన భవనంలోకి మార్చడం జరిగింది.

# స్పోర్టెక్ మరియు జియోటెక్ విభాగాల్లో 20 వ్యూహాత్మక ప్రాజెక్టులకు టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 3:వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ, వస్త్రాలు, వాణిజ్య, జౌళిశాఖల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అధ్యక్షతన 1 నవంబర్ 2022న అగ్రోటెక్స్‌టైల్, స్పెషాలిటీ ఫైబర్, స్మార్ట్ టెక్స్‌టైల్స్, యాక్టివ్‌వేర్ టెక్స్‌టైల్స్, స్ట్రాటజిక్ అప్లికేషన్ ఏరియాల్లో ప్రొటెక్టివ్ గేర్ మరియు అపెరల్ స్పోర్ట్స్ టెక్స్‌టైల్స్ రంగాలలో దాదాపు రూ.74 కోట్ల విలువైన 20 వ్యూహాత్మక పరిశోధన ప్రాజెక్టలను టెక్స్‌టైల్ మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. ఈ వ్యూహాత్మక పరిశోధన ప్రాజెక్టులు ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ అయిన 'నేషనల్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ మిషన్' కిందకు వస్తాయి.

ఈ 20 రీసెర్చ్ ప్రాజెక్టలలో స్పెషాలిటీ ఫైబర్స్‌కు చెందిన 5 ప్రాజెక్టలు, 6 అగ్రో–టెక్స్‌టైల్స్ ప్రాజెక్టలు, 2 స్మార్ట్ టెక్స్‌టైల్స్ ప్రాజెక్టలు, ప్రొటెక్టివ్ గేర్ మరియు అపెరల్ నుండి 2 ప్రాజెక్టులు, జియోటెక్స్టైల్స్ నుండి 2 ప్రాజెక్టులు, యాక్టివ్‌వేర్ అప్రెల్స్ నుండి 1, స్ట్రాటజిక్ అప్లికేషన్ ఏరియా నుండి 1, స్పోర్ట్స్ టైక్స్‌టైల్ నుండి 1 ప్రాజెక్టుకు ఆమోదం లభించింది.

వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన అధికారులతో కలిసి సమావేశానికి సాంకేతిక టెక్స్‌టైల్స్‌కు సంబంధించిన తన ఇన్‌పుట్‌లను మంత్రి అందించారు. ఐఐటీలు, ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా సంస్థ మరియు ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సహా ప్రముఖ భారతీయ సంస్థలు ఈ సెషన్‌లో పాల్గొన్నాయి. ఇది భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి వ్యూహాత్మక ప్రాజెక్టులు ముఖ్యంగా జియోటెక్, పారిశ్రామిక మరియు రక్షణ, వ్యవసాయం మరియు మౌలిక సదుపాయాల కల్పనలో ఆత్మనిర్భర్ భారత్ దిశలో మరో ముఖ్యమైన అడుగు.

గౌరవనీయులైన శాస్త్రవేత్తలు మరియు సాంకేతిక నిపుణుల సమూహాన్ని ఉద్దేశించి శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ "భారతదేశంలో సాంకేతిక వస్త్రాల అప్లికేషన్ రంగాలలో పరిశోధన మరియు అభివృద్ధికి పరిశ్రమ మరియు అకాడెమియా అనుసంధానాలు చాలా అవసరం. విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు మరియు పరిశోధకులతో కలయికను నిర్మించడానికి చర్చ అవసరం" అని తెలిపారు.

భారతదేశ సాంకేతిక వస్త్రాల భవిష్యత్తు వృద్ధికి సాంకేతికత మరియు సెగ్మెంట్ నిపుణులు, శాస్త్రవేత్తలు మరియు విద్యావేత్తల సహకారం యొక్క ప్రాముఖ్యతపై శ్రీ పీయూష్ గోయల్ ఉద్ఘాటించారు. భారతదేశంలో స్పెషాలిటీ ఫైబర్‌లను ప్రముఖంగా ఉపయోగిస్తున్నప్పటికీ స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం ఇప్పటికీ ఒక పెద్ద సవాలుగా ఉంది. దీనికి పరిశ్రమ మరియు విద్యాసంస్థలు రెండింటి నుండి సహకారం అవసరం అని మంత్రి చెప్పారు.

గ్లోబల్ ల్యాండ్‌స్కేప్‌లో స్థిరమైన మరియు బలమైన స్థావరాన్ని నెలకొల్పడానికి సాంకేతిక టెక్స్‌టైల్ రంగానికి యంత్రాలు మరియు పరికరాల బలమైన దేశీయాకరణపై మంత్రి మరింత ఉద్ఘాటించారు.

ఆర్‌డడి మార్గదర్శకాల పునర్విమర్శ మరియు ఎన్‌టిటిఎం క్రింద స్వదేశీ యంత్రాలు మరియు పరికరాల అభివృద్ధికి మార్గదర్శకాలను రూపొందించడంపై కమిటీ సమావేశంలో చర్చించబడింది మరియు సిఫార్సు చేయబడింది.

టెక్నికల్ టెక్స్‌టైల్స్‌లో ఇన్నోవేషన్ మరియు రీసెర్చ్ ఎకోసిస్టమ్‌ను పెంపొందించడానికి ఎన్‌టిటిఎం రూ.50 లక్షలు మరియు 100 లక్షల వరకు విలువైన ఆర్‌డడి ప్రాజెక్ట్‌లకు ఆలోచన మరియు ప్రోటోటైపింగ్ మద్దతునిస్తుంది. ఇవి వాణిజ్య ఉత్పత్తులు మరియు సాంకేతికతలలోకి అనువదించగల స్పష్టమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

# కార్యాలయాల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు



ఖమ్మం, నవంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనుల్లో వేగం పెంచి, భవనాన్ని అందుబాటులోకి తేవాలన్నారు. అన్ని గదుల ఫ్లోరింగ్ పనులు పూర్తి అయినట్లు, విద్యుత్ పనులు చివరి దశలో ఉన్నట్లు ఆయన అన్నారు. తలుపులు, కిటికీల ఏర్పాట్లలో వేగం పెంచాలన్నారు. భవనం వెలుపల లెవలింగ్ పనులు జరుగుతున్నట్లు, ఆర్చ్ కు పెయింటింగ్, ఫినిషింగ్ పనులు కావాల్సి ఉందన్నారు. నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. సబ్ స్టేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి, విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సంప్, సెప్టిక్ ట్యానీక్ పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. లిఫ్ట్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆమోదిత కార్యాచరణ మేరకు ప్లాంటేషన్, గ్రీనరీ పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ భవనం వెలుపల, లోపల తిరిగి విద్యుత్ పనులు, ఏసీ, డ్రైనేజీ, నీటి సరఫరా, పార్కింగ్, టైల్స్ పనులను కలెక్టర్ పరిశీలించారు.

కలెక్టర్ తనిఖీల సందర్భంగా మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి, సిద్దార్థ విక్రమ్ సింగ్, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణా లాల్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, వాణిశ్రీ, ఆర్అండ్ బి ఏ ఇ ఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు ఉన్నారు.

# సంక్షేమం..అభివృద్ధిలో దేశంలోనే నంబర్ వన్



హైదరాబాద్, నవంబర్ 3: సీఎం కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని, తెలంగాణను చూసి ఇతర రాష్ట్రాలు ఆచరిస్తున్నాయని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌కు చెందిన 13 మంది లబ్ధిదార్లకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశానికి దిక్సూచి పాత్రను పోషిస్తున్న తెలంగాణను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లటానికి కేసీఆర్‌తోపాటు మంత్రి కేటీఆర్‌లు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వివిధ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచాయనడంలో సందేహం లేదన్నారు. ముఖ్యంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలను ఎంతో ఆదుకుంటున్నాయన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఈ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లలో అర్హులైన అందరికీ చెక్కులు మంజూరవుతాయని భరోసా ఇచ్చారు. లబ్ధిదార్లకు చెక్కులతో పాటు తన తరఫున కానుకలను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షాహీన్‌బేగం, బాలానగర్ తాసీల్దార్ అహల్య, మాజీ కార్పొరేటర్ మహ్మద్‌షరీఫ్, డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ, గంట మల్లేశ్, రొంపి ప్రభాకర్, మహ్మద్‌సర్దార్, మహ్మద్‌అహ్మద్, మహ్మద్‌ముస్తాక్, అజీమ్, రాము, శ్రీకాంత్, నర్సింగ్‌రావు, రసూల్, రఘు, జులేఖా, సుజాత, దయాకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే గోపీనాథ్

బంజారాహిల్స్, నవంబర్ 2 : నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ అన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో రూ.31.40 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ.. తమ నియోజకవర్గంలో వాడవాడలా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరించారని.. తమ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. అంతర్జాతీయ నగరంగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యం చేస్తే ఉపేక్షించబోమని.. త్వరితగతిగా అభివృద్ధి పనుల్ని పూర్తి చేయాలని.. సరైన లెవల్ పాటించాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహారం, ప్రజాపంపిణీ విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ సంజీవ్ చోప్రా

న్యూఢిల్లీ, నవంబర్ 3:వినియోగదారుల వ్యవహారలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వశాఖకు చెందిన ఆహారం, ప్రజా పంపిణీ విభాగం కార్యదర్శిగా 31 అక్టోబర్ 2022న శ్రీ సంజీవ్ చోప్రా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఒడిషా కేడర్ కు చెం?న 1990వ బ్యాచ్ ఐఎఎస్ అధికారి.

శ్రీ సంజీవ్ చోప్రా ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన ఎఫ్‌ఎంఎస్ నుంచి బికామ్ ఆనర్సు, ఎం.బి. ఎ. పట్టాలను పొందారు. అనంతరం ఆయన భువనేశ్వర్ లోని ఉత్కళ్ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్ బి , లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఢ పొలిటికల్ సైన్స్ నుంచి ఎంఎస్సీ పూర్తి చేశారు.

శ్రీ సంజీవ్ చోప్రా తన ఉద్యోగ జీవితాన్ని బరిపాడా (ఒడిషా) సబ్ కలెక్టర్ గా ప్రారంభించారు. ఆయన 1995 నుంచి 1997 వరకు ఒడిషాలోని కొరాపుట్ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేటుగా పని చేశారు. అనంతరం 1999 నుంచి 2000 వరకు సాంకేతిక విద్యఢ శిక్షణా విభాగం డైరెక్టరుగా / డిప్యూటీ కార్యదర్శిగా వ్యవహరించారు. తరువాత, 2000 నుంచి 2004 వరకు రాష్ట్ర సహకార బ్యాంకులకు మేనేజింగ్ డైరెక్టరుగా బాధ్యతలు నిర్వహించారు. తదనంతరం 2007 నుంచి 2014 వరకు ముస్సోరిలోని ఎల్ బిఎస్‌ఎన్ఎఎలో సీనియర్ డిప్యూటీ డైరెక్టర్/ జాయింట్ డైరెక్టరుగా పని చేశారు. ఆ తరువాత, 2015 నుంచి అక్టోబర్ 2022 వరకు ఒడిషా ప్రభుత్వం కింద ఇండస్ట్రియల్ ప్రమోషన్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ , ఇండస్ట్రియల్‌న్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, ఒడిషా మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా సేవలందించారు. ఆయన ప్రభుత్వ పరిశ్రమలు, సామాన్య పరిపాలన, వ్యవసాయం, హోం శాఖ కార్యదర్శిగా కూడా పని చేశారు.

డిజిటల్ పరివర్తన కోసం ప్రభుత్వ ప్రక్రియ రీఇంజినీరింగ్ లో ఉత్తమమైన పనితీరు కనపరచినందుకు భారత ప్రభుత్వం శ్రీ సంజీవ్ చోప్రాకు 2020, 2021 సంవత్సరాలకు నేషనల్ ఇ–గవర్నెన్స్ అవార్డును ప్రదానం చేసింది.

# పండించిన ధాన్యం కొనుగోలు చేయుటకు జిల్లాలో 154 ధాన్యం కొనుగోలు కేంద్రాలు



మెదక్, నవంబర్ 3: నేటినిజం ప్రతినిధి):ఈ వానాకాలంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయుటకు ఇప్పటి వరకు జిల్లాలో 154 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 712 మంది రైతుల నుండి 3,468 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అదనపు కలెక్టర్ రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ వానాకాలం 2022–23 విపణిలోకి 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేసి అందుకనుగుణంగా ఐ.కె.పి , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎం ఎస్,, రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా జిల్లాలో 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొని నేటి వరకు 154 కేంద్రాల ద్వారా 7 కోట్ల 14 లక్షల విలువగల ధాన్యం కొనుగోలు చేశామని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులకు,కేంద్రం నిర్వాహకులకు తగు ఆదేశాలిస్తూ ధాన్యం కోనుగోళ్లు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తాళ్లు, ఎఫ్ఎక్యూ ప్రమాణాలకనుగుణంగా పరిశీలించిన తరువాతే దాన్యం రైస్ మిల్లులకు పంపించడం జరుగుతుంది కాబట్టి అన్ లోడ్ చేసుకోవడంలో మిల్లర్లు ఇబ్బందులు కలుగచేయరాదని సూచించారు. ధాన్యం తరలింపుకు వినియోగించే వాహనాలు రోడ్లపై వేచి ఉండకుండా, కొనుగోలు కేంద్రాలలో, మిల్లుల్లో అవసరం మేర కూలీలను ఏర్పాటు చేసుకొని లోడింగ్, అన్ లోడింగ్ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. ట్యాబ్ ఎంట్రి కూడా వేగవంతంగా జరగాలని రమేష్ సూచించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్, టీఆర్ఎస్ నాయకులు



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన తాడెం మల్లేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు .గురువారం స్థానిక సర్పంచ్ ఉరి డి రామిరెడ్డి , టీఆర్ఎస్ పార్టీ మండల, గ్రామశాఖనాయకులు పరామర్శించారు ఈ సందర్భంగా మల్లేశం ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.అనంతరం సర్పంచ్ తన వ్యక్తిగతంగా 25 కిలోల బియ్యం , టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తరఫున 25 కిలోల బియ్యాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఉరి డి ప్రవీణ్ ,టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నడి గొంటి హరికృష్ణ , టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెడికల్ రాజిరెడ్డి,బాషుమియా తదితరులు పాల్గొన్నారు .

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన ఎంపీటీసీ .



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన తాడెం మల్లేశం అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబానికి గురువారం స్థానిక ఎంపిటిసి గాలి పెల్లి సువర్ణ స్వామిగౌడ్ గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఓదార్చారు అనంతరం మృతుని కుటుంబాన్ని 25 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.ఆయన వెంట అల్వాల పరశురాం , కట్ట శ్రీనివాస్ గౌడ్, కాసర్ల అరుణ్ కుమార్ ,ఎరుగొ క్కుల రమేష్ పార్వతి సాయిలు , కూతురు బక్కయ్య , పార్వతి జంప య్య,కట్టతిరుపతిగౌడ్, నడిగో ట్ల సాయిలు ఉన్నారు .

# బ్యాంకు రుణాలపై అవగాహన సదస్సు



ఖమ్మం, నవంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో పెద్దగోపతి బ్రాంచ్ పెద్దమునగాల గ్రామం నందు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు నాబార్డు వారి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ బ్యాంకు డిపాజిట్లు చేసుకోవాలి. బ్యాంక్ కు సకాలంలో రుణాలు చెల్లించాలి. అలాగే ప్రధానమంత్రి జన్ధన్ భీమాయోజన పథకాలు నగదు రహిత లావాదేవీలు ప్రతి ఒక్కరు రూపే కార్డును వినియోగించాలి. బ్యాంకులో హౌసింగ్ లోన్ ట్రాక్టర్ లోన్ బంగారం పైన రుణాలు ఎస్ హెచ్ జి లోన్స్ క్రాప్ లోన్ ప్రతి ఒక్కరు రుణాలు పొంది సకాలంలో చెల్లించాలని బ్యాంకులో గుర్తింపు పొందాలని మరియు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమాయోజన పథకం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం అలాగే అటల్ పెన్షన్ యోజన ప్రతి మనిషి కూడా ఇన్సూరెన్స్ ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది. మరియు కేఎస్ రూరల్ మీడియా కళాసంస్థ శశి బ్రహ్మయ్య, కళాజాత టీమ్ పాటల ద్వారా మాటల ద్వారా మ్యాజిక్ రూపంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, బ్యాంకుమేనేజర్ కె. రామకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ వి. రవికాంత్, మహిళలు రైతులు మరియు బ్యాంకు మిత్ర ఏ. దుర్గా, వివోఏ సైదులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇమ్రాన్‌ఖాన్‌పై కాల్పులు.. ప్రాణాలతో బయటపడ్డ పాక్ మాజీ ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 3:పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ప్రమాదం తప్పింది. ఆయన గురువారం నిర్వహించిన ర్యాలీలో దుండగులు కాల్పులు జరిపారు. పంజాబ్ ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లోని జాఫర్ అలీ ఖాన్ చౌక్‌లో జరిగిన ర్యాలీలో ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఇమ్రాన్‌ఖాన్‌కు గాయాలైనా క్షేమంగా ప్రాణాలతో బయట పడ్డారని తెలుస్తున్నది. ఇమ్రాన్‌ఖాన్ కాలికి గాయమైంది. దుండగుడు అతి దగ్గర నుంచి కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది. ఇమ్రాన్‌ఖాన్‌తోపాటు ఆయన కార్యదర్శి రషీద్, సింధు మాజీ గవర్నర్ ఇమ్రాన్ ఇస్మాయిల్, పీటీఐ నేత ఫైసల్ జావేద్, తదితరులకు గాయాలయ్యాయి. ఈ ఘటనతో స్థానిక పోలీసు అధికారులు అప్రమత్తం అయ్యారు.లగాయపడిన వారిని చికిత్స కోసం సమీప దవాఖానలకు తరలించారు. కాల్పులు జరిగిన తర్వాత ఇమ్రాన్‌ఖాన్ ను ఘటనా స్థలంలో బుల్లెట్ ప్రూఫ్ కారులోకి తరలించినట్లు వీడియో దృశ్యాలు ధృవీకరిస్తున్నాయి. అంతకుముందు ఆయన ఓపెన్ టాప్ వాహనంలో పర్యటిస్తున్నారు.

# మంగోలియాలో కొత్త చరిత్రకు “మేఘా” నాంది..

## మంగోలియాలో గ్రీన్ ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీ



న్యూఢిల్లీ, నవంబర్ 3:దేశ, విదేశాల్లో భారీ ప్రాజెక్టులను చేపట్టి రికార్డు సమయంలోనే అలవోకగా పూర్తి చేస్తున్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్(ఎం ఈ ఐ ఎల్) సంస్థ కు మంగోలియా గడ్డపై మరో ప్రతి ష్టాత్మక ప్రాజెక్టు నిర్మించే పనులు దక్కాయి. మంగోలియా దేశంలోనే మొట్టమొదటి చమురు శుద్ధి కర్మాగారాన్ని నిర్మించేందుకు ఉద్దేశించిన మంగోల్ ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్ట్ కోసం ఓూం (లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్సీ)ని మేఘా అందుకుంది. ఇఖఅ (ఇంజనీరింగ్, ప్రొక్యూర్మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) ఒప్పందం పద్ధతిలో ఈ కొత్త రిఫైనరీని మంగోలియాలో ఎం ఈ ఐ ఎల్ నిర్మించనుంది.

భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఓఇం) డెవలవ్‌మెంట్ పార్టనర్‌షివ్ అడ్మినిస్ట్రేషన్ చొరవతో, భారత ప్రభుత్వం ఆర్థిక సహాయ సహకారాలతో మంగోలియా దేశం ఈ భారీ గ్రీన్‌ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టును నిర్మించనుంది.

ఈ ఉ2ఉ (ప్రభుత్వం నుంచి ప్రభుత్వానికి) భాగస్వామ్య ప్రాజెక్ట్ కు ఇంజనీర్స్ ఇండియా (ఇఎఒ), ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ (ఖఓఅ)గా వ్యవహరించనుంది. ఈ ప్రాజెక్ట్ వల్ల సమీప ప్రాంతాల్లో చిన్న పరిశ్రమల వృద్ధి గణనీయంగా పెరగనుంది. అంతేగాక, మంగోలియా దేశ ఆర్థిక అభివృద్ధి రేటు పెంపుదలకు ఇది ఎంతగానో దోహదపడనుంది. అదనంగా అక్కడి స్థానిక ప్రజల ఉపాధి అవకాశాలు మెరుగుపడి యువతకు ప్రోత్సాహకరమైన భవిష్యత్ ఉండబోతోంది.

ఇప్పటికే హైడ్రోకార్బన్ రంగంలో మేఘా ఇంజనీరింగ్ సంస్థ అద్భుతంగా రాణిస్తోంది. ఆఫ్‌షోర్,ఆన్‌షోర్ ఆయిల్ రంగంలో దేశంలోనే కీలక శక్తిగా ఎదిగింది.

ఈ ప్రాజెక్ట్ నిర్మించడం వల్ల భారతదేశం, మంగోలియా దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడనున్నాయి. మంగోలియా ఆర్థిక పరిపుష్టితోపాటు అక్కడ ప్రజల జీవన విధానం మెరుగుదలకు ఈ నూతన ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడనుంది.

ప్రస్తుతం మంగోలియా రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్ట్ నిర్మాణంతో మంగోలియా చయురు కోసం రష్యాపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు.. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, ఈ రిఫైనరీ నుంచి రోజుకు 30,000 బ్యారెల్స్, ఏడాదికి 1.5 మిలియన్ టన్నుల ముడి చమురును ప్రాసెస్ చేయవచ్చు. ఇది రష్యా ఇంధనంపై మంగోలియా ఆధారపడే పరిస్థితులను పూర్తిగా మార్చేస్తుంది. గ్యాసోలిన్, డీజిల్, విమాన ఇంధనం, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఒఖఉ) వంటి పెట్రోలియం ఉత్పత్తులు ఇక్కడే ప్రాసెస్ కానున్నాయి..

# చెక్‌డ్యామ్ తొలగించి పైపులైన్ వేయండి

హైదరాబాద్, నవంబర్ 3:టొలీచౌకిలోని నదీంకాలనీ, ఇతర ప్రాంతాలన్నీ ముంపునకు గురవుతున్నందున మిలిటరీ ప్రాంతంలో ఉన్న చెక్‌డ్యామ్‌ను తొలగించి పైపులైన్ వేయాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం బీఆర్‌కేభవన్‌లో సీనియర్ మున్సిపల్ అధికారులు, రక్షణ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంలోని మిలిటరీ ప్రాంతం మీదుగా వెళుతున్న బుల్కాపూర్ నాలాకు సంబంధించిన సమస్యలపై చర్చించారు.బుల్కాపూర్ నాలా నుంచి రేతిబౌలి వరకు, మూసీ చివరి వరకు జీహెచ్‌ఎంసీ, ఆర్మీ అధికారులతో సంయుక్తంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. మిలటరీ ప్రాంతం నుంచి టొలిచౌకీ వైపు తుఫాన్ నీటి కాలువను మళ్లించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, బ్రిగేడియర్ సోమ శంకర్, డిప్యూటీ జీఓసీ తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా కల్నల్ సిద్దార్థ్ నారాయణ్, సంజయ్ జాజు, అదనపు సెక్రటరీ డిఫెన్స్ ప్రొడక్షన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్, జీహెచ్‌ఎంసీ ఈఎన్‌సీ జియావుద్దీన్, అడిషనల్ కమిషనర్ రవికిరణ్, సీసీపీ దేవేందర్ రెడ్డి, సీఈ దేవానంద్, తదితర అధికారులు పాల్గొన్నారు.



# అమెరికా ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది : జో బైడెన్

న్యూఢిల్లీ, నవంబర్ 3:అమెరికా ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, దాడులకు మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కారణమని ఆయన పేరు చెప్పకుండా పరోక్షంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి బెదిరింపులు, రాజకీయ హింసపై వెట్‌హౌస్‌లో బైడెన్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంపై బెదిరింపులకు దిగుతున్న, రాజకీయ హింసను వ్యాప్తి చేసే వారిని అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు. అధికారం, లాభం కోసం మాట్లాడే అబద్ధాల ఫలితమే హింస అన్నారు.

ఇదంతా కుట్ర, కోపం, ద్వేషం, హింసను ప్రేరేపించడానికి అబద్ధాలను పదేపదే చెప్పడం ఫలితమన్నామని బైడెన్ పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో అబద్ధాలను నిజంతో ఎదుర్కోవాలని, దేశ భవిష్యత్తు దానిపైనే ఆధారపడి ఉందని బైడెన్ పేర్కొన్నారు. ఒక దేశంగా గట్టిగా మాట్లాడాలని.. డెమొక్రాట్స్, రిపబ్లికన్ల మద్దతుదారులైనా ఓటర్లపై బెదిరింపులు, రాజకీయ హింసకు అమెరికాలో చోటు లేదని చెప్పాలని పిలుపునిచ్చారు. అయితే, అమెరికా అధ్యక్షుడు పరోక్షంగా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై విమర్శలు చేసినట్లుగా భావిస్తున్నారు. 2020 ఎన్నికల్లో ఓటమిని అంగీకరించేందుకు ట్రంప్ నిరాకరించిన విషయం తెలిసిందే.

# మయాంక్‌పై వేటు.. పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా శిఖర్ ధావన్..!

న్యూఢిల్లీ, నవంబర్ 3:ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ)–2023 లీగ్‌కు ముందు పంజాబ్ కింగ్స్‌లో భారీ మార్పే జరిగింది. మయాంక్ అగర్వాల్‌ను కెప్టెన్ బాధ్యతల నుంచి తప్పించి.. శిఖర్ ధావర్‌ను ఫ్రాంచైజీ నియమించింది. వచ్చే సీజన్‌లో ధావన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ ఏడాదిలో పంజాబ్ జట్టు ప్రదర్శన యాజమాన్యాన్ని నిరాశ పరిచింది. అనేక సందర్భాల్లో జట్టు గెలుపు అంచుల వరకు వచ్చి ఓటమి పాలైంది. అలాగే కెప్టెన్ మయాంక్ అగర్వాల్ సైతం బ్యాట్‌తో పెద్దగా రాణించలేకపోయాడు. ఈ నేపథ్యంలో కెప్టెన్సీ నుంచి యాజమాన్యం తప్పించింది. బుధవారం జరిగిన బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నది. మయాంక్ సారథ్యంలో పంజాబ్ జట్టు ప్లే ఆఫ్ దశకు చేరుకోలేకపోయింది. దీంతో కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించబోతున్నట్లుగా వార్తలు రాగా.. ఈ క్రమంలో ఫ్రాంచైజీ ఈ నిర్ణయం తీసుకున్నది.

అప్పుడు ధావన్‌ను కాదని.. మయాంక్‌కు బాధ్యతలు

పీఎల్–2022 మెగా వేలానికి ముందు అంతకు ముందు కెప్టెన్‌గా వ్యవహరించిన కేఎల్ రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరాడు. ఆ సీజన్‌లో మయాంక్ అగర్వాల్ పంజాబ్ బాధ్యతలు అప్పగించింది. అటు కెప్టెన్‌గా, బ్యాట్‌మెన్‌గా పరుగులు సాధించడంలోనూ విఫలమయ్యాడు. 16.33 సగటుతో 196 పరుగులు చేశాడు. గతేడాది ధావన్‌ను కెప్టెన్‌గా చేయాలని భావించినా.. చివరకు మయాంక్‌కే అవకాశం ఇచ్చింది యాజమాన్యం. తాజాగా వచ్చే సీజన్‌కు ధావన్‌ను కెప్టెన్‌గా నియమించాలని బోర్డు నిర్ణయించింది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన మెగా వేలంలో ధావన్‌ను రూ.8.25కోట్లకు పంజాబ్ కొనుగోలు చేసింది. 14 మ్యాచ్‌లు ఆడిన ధావన్ 38.33 సగటు, 122.66 స్ట్రయిక్ రేట్‌తో 460 పరుగులు చేశాడు.

మయాంక్ జట్టులో కొనసాగేనా

మయాంక్ అగర్వాల్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించినా.. జట్టులో కొనసాగిస్తుందా లేదా అన్నది త్వరలో తేలనున్నది. ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అన్ని ఫ్రాంచైజీలకు నవంబర్ 15 వరకు సమయం ఉంది. ధావన్ ఐపీఎల్‌లో నిలకడగా రాణిస్తున్నాడు. అయితే భారత్ తరపున వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నాడు. ఇటీవలే వన్డేల్లో భారత్ బీ టీమ్‌కు ధావన్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ నెలాఖరులో న్యూజిలాండ్‌లో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కూడా ధావన్ కెప్టెన్‌గా పని చేశాడు.

వచ్చే సీజన్‌లో కొత్త కెప్టెన్, కోచ్‌తో బరిలోకి పంజాబ్

రాబోయే సీజన్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు కొత్త కెప్టెన్, కోచ్‌తో బరిలోకి దిగనున్నది. 2023 సీజన్‌కు ముందు పంజాబ్ ఫ్రాంచైజీ టీమ్ ప్రధాన కోచ్‌ను సైతం మార్చింది. అనిల్ కుంబ్లే స్థానంలో ట్రెవర్ బెలిస్‌ను హెడ్ కోచ్‌గా నియమించింది. అతని సారథ్యంలో ఇంగ్లండ్ జట్టు 2019 వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ట్రెవర్ బెలిస్ 2012 ? 2014లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను చాంపియన్‌గా నిలుపడంలో కృషి చేశాడు. బెలిస్‌తో పాటు ఆస్ట్రేలియాకు చెందిన బ్రాడ్ హాడిన్ సైతం పంజాబ్ కోచింగ్ స్టాఫ్‌లో భాగం కానున్నాడు. పంజాబ్ జట్టు చివరిసారిగా 2014లో ప్లేఆఫ్‌లకు చేరుకుంది. ఆ తర్వాత జట్టు గత నాలుగు సీజన్లుగా ఆరో స్థానంలో నిలిచింది.



# డిసెంబర్‌లో ఇంటిగ్రేటెడ్ హెల్త్ వెల్‌బీయింగ్ సదస్సు

హైదరాబాద్, నవంబర్ 3: హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ దాని సహాయ సంస్థలతో కలిసి డిసెంబర్ 16 నుంచి 18 వరకు సంస్థ ప్రధాన కార్యాలయం కన్హాశాంతి వనంలో మొదటి ఇంటిగ్రేటెడ్ హెల్త్ వెల్‌బీయింగ్ (ఐహెచ్‌డబ్ల్యూ) 2022 సదస్సు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాన్ఫరెన్స్ కన్వీనర్ ఏక్తా బౌడ్లిక్ వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హార్ట్‌ఫుల్‌నెస్ ప్రచారకర్త కమలేష్ పటేల్ ‘దాజి’ ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారని, పలువురు జాతీయ, అంతర్జాతీయ వైద్య, వెల్‌బీయింగ్ ప్రచారకర్తలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో ముంబైలోని ఎస్ఎల్ రహేజా ఫోర్టిస్ ఆసుపత్రి కార్డియాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ హరీశ్ మెహతా, ఉస్మానియా వైద్య కళాశాల మాజీ ప్రొఫెసర్ డాక్టర్ పరిప్లవి మొక్కపాటి, బీబీనగర్ ఎయిమ్స్ బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ సంగీతా సంపత్ పాల్గొన్నారు.






Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.